IslamHouse.com

مركز أصول
Osoul Center
www.osoulcenter.com

Rabwah



# అఖీదా యొక్క విభాగాలు


సంకలనం
అబ్దుల్ అజీజ్ బిన్ మర్జూక్ అత్తురైఫీ

అనువాదం
ముహమ్మద్ అసదుల్లా

పునః సమీక్ష
సయ్యద్ యూసుఫ్ బాష
మంజూర్ అహ్మద్


Telugu
تلغو

# فصول في العقيدة

## (الرسالة الشامية)

المؤلف
**عبد العزيز بن مرزوق الطريفي**

الترجمة
**أسد الله محمد أمان الله**

المراجعة
**سيد يوسف باشا**

తెలుగు
Telugu
تلغو

Osoul Center
www.osoulcenter.com

This book has been conceived, prepared and designed by the Usool International Centre. All photos used in the book belong to the Usool Centre. The Centre hereby permits all Sunni Muslims to reprint and publish the book in any method and format on condition that 1) acknowledgement of the Usool Centre is clearly stated on all editions; and 2) no alteration or amendment of the text is introduced without reference to the Usool Centre. In the case of reprinting this book, the Centre strongly recommends maintaining high quality.

+966 504 442 532
+966 11 445 4900
+966 11 497 0126
P.O.BOX 29465 Riyadh 11457
osoul@rabwah.com
www.osoulcenter.com

بسم الله الرحمن الرحيم

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | ఇస్లాం ప్రవక్తలందరి ధర్మం మరియు రక్షిత ధర్మం. | 11 |
| 2 | ఖురాను యొక్క వివరణ(తఫ్సీర్) ప్రవక్త(స)వారి హదీసులు, సహాబీలు (ఖురానును) అర్థం చేసుకున్న విధానం మరియు ఈ రెండిటినీ ప్రమాణంగా చేసుకుని చెప్పబడుతుంది. | 15 |
| 3 | దాసులపై అల్లాహ్ యొక్క హక్కులు - బహుదైవారాధకుడు నరకానికి అర్హుడు - అయితే అతడు పరలోకాన్ని నష్టపోవడం అనేది ఇహలోకంలో ప్రాపంచిక లాభార్జన పొందడానికి అడ్డంకి కాదు. | 19 |
| 4 | విశ్వాసము- అవిశ్వాసము- కపట వివాసము- ఏ ధనము నిషిద్ధమవుతుంది- ఎవరు అవిశ్వాసి అని నిరూపించబడతాడు- అజ్ఞాని చేసే తప్పుకు ఎప్పుడు అతడు క్షమాపణకు అర్హుడు మరియు ఎప్పుడు కాదు. | 23 |
| 5 | విశ్వాసము యొక్క యదార్థం మరియు దాని స్వభావము, అది పెరుగుతూ తరుగుతూ ఉంటుంది, విశ్వాసం ఎలా నిరూపించబడుతుంది మరియు ఎప్పుడు మన్నించబడుతుంది. | 29 |
| 6 | అల్లాహ్ యొక్క నామాలు మరియు గుణగణాలు, వాటిలో ఆయనకోసం ఏవి నిరూపించబడతాయి మరియు ఏవి నిరాకరించబడతాయి, అల్లాహ్ యొక్క 'ఇస్తివా' మరియు అల్లాహ్ యొక్క 'ఉద్దేశం' గురించి, అల్లాహ్ యొక్క గుణగణాలు ఇతరుల గుణగనాలతో పోల్చబడతాయా? | 33 |
| 7 | ఖురాను దైవవాక్కు, అది వినిపించే రూపంలో ఉన్నా, రాత రూపంలో ఉన్నా అది దైవవాక్కే, ఖురానును అల్లాహ్ యొక్క 'సృష్టి' అని చెప్పవచ్చా? | 37 |

| | | |
|---|---|---|
| 8 | బుద్ధి మరియు దైవ వాఖ్యం మధ్య సంబంధం. | 41 |
| 9 | అల్లాహ్ యొక్క ధార్మిక, ప్రాపంచిక రెండు చట్టాలూ సమానమే, అన్ని కాలాలకు సన్మార్గం కోసమే దైవ చట్టం అవతరించింది. నేరుగా ఖురాను లేదా హదీసు వాఖ్యం లేనప్పుడు మౌలికధర్మ నియమాల ఆధారంగా నిర్ణయం చెప్పబడుతుంది. | 45 |
| 10 | అల్లాహ్ యొక్క విధిరాత, దాని అమలు, అల్లాహ్ యొక్క అనుమతి, ఇచ్ఛ మరియు కారకాల (అస్బాబ్) గురించిన ప్రస్తావన. | 49 |
| 11 | మరణము, మరణాంతర జీవితము , లెక్క, మంచి చెడు ఫలితాలు, తీర్పుదిన విషయాల ప్రస్తావన. | 53 |
| 12 | ఐక్యత, దేశాధిపతి పట్ల విధేయత, అతని అధికారపు షరతులు, అతడిపై తిరుగుబాటు చేయకుండా ఉండడం, ప్రజలపై అతడి హక్కులు, అతని వద్ద జ్ఞానులు, పండితుల స్థానం. | 57 |
| 13 | పరిశ్రమించడం, దాని రకాలు, షరతులు, దానిపట్ల మన సంకల్పం, నాయకుని పట్ల విధేయత కలిగి ఉండడం. | 61 |
| 14 | సహాబాలు, వారి గొప్పతనం, వారి స్థాయిలలో వ్యత్యాసాల గురించిన ప్రస్తావన, వారి మధ్య ఉండిన బేధాభిప్రాయాల గురించి మన వైఖరి. | 63 |
| 15 | అవిశ్వాసం గురించిన ప్రస్తావన, ఎప్పుడు అది ఆపాదించబడుతుంది - స్వర్గస్తుడు లేదా నరకస్తుడు అని ప్రకటించడం గురించి. | 67 |
| 16 | దాస్యము మరియు స్వతంత్రత అంటే ఏమిటి ? “స్వతంత్రత” యొక్క అసలైన అర్థం మరియు దాని హద్దులు ఏమిటి? | 69 |

# పరిచయం

సర్వస్తుతులకు అర్హుడైన అల్లాకే స్తుతులన్నీ చెందుతాయి, ఆయన ఘనతలు, కీర్తి ప్రతిష్ఠలు లెక్కించలేనివి, సర్వ అనుగ్రహాలు ఆయానకు చెందినవే, ఆయనే ప్రధమం ఆయనే అంతము. సర్వసృష్టికర్త అయిన అల్లా తప్ప వేరే ఆరాధ్య దైవం లేదని సాక్ష్యామిస్తున్నాను, ఆయనకెవరూ సాటిలేరు, ఆయన పోలిక లేనివాడు, ఆయనకు సరిసమానులెవ్వరూ లేరు మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఆయన దాసుడు మరియు ప్రవక్త అని సాక్ష్యమిస్తున్నాను. ఆయనపై, ఆయన సహచరులపై శాంతి మరియు శుభాలు కురువుగాక.

క్లుప్తంగా అఖీదా యొక్క వివరణ.

దాసులపై అల్లా యొక్క హక్కు గురించి అల్లా తన ప్రవక్తలయిన నూహ్, ఆ తరువాత వచ్చిన ప్రవక్తలందరికీ అలాగే చిట్టచివరి ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి తన సందేశాన్ని ఇచ్చి ఉన్నాడు, దీని గురించి వారికి తాకీదు చేసి ఉన్నాడు. అల్లా యొక్క ఈ హక్కుల గురించి దాసుడు తీర్పు దినాన ప్రశ్నించబడతాడు. వీటి సమాధానాల గురించి రాయమని కొందరు నన్ను కోరుతుండడంతో ఈ పనికి ఉపక్రమించడం జరిగింది.

﴿شَرَعَ لَكُم مِّنَ ٱلدِّينِ مَا وَصَّىٰ بِهِۦ نُوحًا وَٱلَّذِيٓ أَوۡحَيۡنَآ إِلَيۡكَ وَمَا وَصَّيۡنَا بِهِۦٓ إِبۡرَٰهِيمَ وَمُوسَىٰ وَعِيسَىٰٓۖ أَنۡ أَقِيمُواْ ٱلدِّينَ وَلَا تَتَفَرَّقُواْ فِيهِۚ﴾ [الشورى: ١٣]

ఆయన నూహ్'కు విధించిన (ఇస్లాం) ధర్మాన్నే మీ కొరకు విధి చేశాడు మరియు దానినే (ఓ మహమ్మద్) మేము నీకు దివ్యజ్ఞానం(వహీ) ద్వారా అవతరింపజేశాము మరియు మేము దానినే ఇబ్రాహీం, మూసా మరియు ఈసాలకు కూడా విధి చేశాము. ఈ ధర్మాన్నే అవలంబించాలని మరియు దీనిలో ఒకరికొకరు విడిపోకుండా ఉండాలని ఆజ్ఞాపించాము.

స్వార్ధాలు, దురాశలు, పెరిగే కొద్దీ ఆధారాలు, యదార్ధాలతో సంబంధం లేని ఇష్టానుసార భిన్న ఆలోచనలు రూపుదిద్దుకుంటాయి. భిన్న ఆలోచనలు పెరిగే కొద్ది భిన్న వర్గాలు, గ్రూపులు పుట్టుకొస్తాయి. మాతృభాష అరబీ కలిగిన అరబ్బులు లేదా ఇతరుల ఈ అరబీ భాష బలహీన పడినప్పుడు అసలు అర్ధాలు మారడం, సందేహాస్పద భావాలు పుట్టుకురావడం జరుగుతుంది. ఆ తరువాత

ఈ తప్పుడు భావాలను, అర్ధాలను నిరూపించడానికి ప్రయత్నం జరుగుతుంది, అలాగే ఖురాను ఆయతులు మరియు ప్రవక్త హదీసులలో బుద్ధికి అర్ధమయ్యే అర్ధాలను, హేతుబద్ధ భావాలను మాత్రమే నిరూపించడానికి ప్రయత్నించడం జరుగుతుంది. మొదట్లో ఒక వర్గం అనేది రూపాంతం చెందడం సంభవం అయినప్పుడు ఆ తరువాతివారికి అలాంటివి ఏర్పరచడం మరింత తేలికైపోతుంది.

వాస్తవానికి సందేహంలోనే ఒక స్వార్ధపూరిత కోరిక ఉంటుంది, ఆ కోరికే తరువాత ఒక సందేహంగా రూపాంతం చెంది ఆ తరువాత ఒక నూతన సిద్ధాంతంగా, ఒక క్రొత్త అభిమతంగా మారుతుంది, తరువాత జనాలు రూపాంతం చెందిన ఈ చివరి స్థితిని తీసుకుంటారు కానీ దీని మొదటి మరియు అసలు స్థితి గురించి వారికి తెలిసి ఉండదు.

# మొదటి విభాగం

ఇస్లాం : ఏకేశ్వరుడైన అల్లా యొక్క ధర్మం ఇస్లాం ధర్మం మాత్రమే, తన సృష్టిలోని మానవులు మరియు జిన్నాతులలో ఈ ధర్మం తప్ప దేనినీ అల్లా స్వీకరించడు.

అల్లా తన దివ్య గ్రంధంలో ఇలా సెలవిస్తున్నాడు.

﴿ وَمَن يَبْتَغِ غَيْرَ ٱلْإِسْلَٰمِ دِينًا فَلَن يُقْبَلَ مِنْهُ ﴾ [آل عمران: ٨٥]

"మరియు ఎవడైనా అల్లాహ్ కు విధేయత (ఇస్లాం) తప్ప ఇతర ధర్మాన్ని అవలంబించగోరితే అది ఏ మాత్రమూ స్వీకరించబడదు".

మరో చోట ఇలా సెలవిస్తున్నాడు.

﴿ إِنَّ ٱلدِّينَ عِندَ ٱللَّهِ ٱلْإِسْلَٰمُ ﴾ [ آل عمران: ٢٠]

నిశ్చయంగా, అల్లాహ్'కు సమ్మతమైన ధర్మం కేవలం అల్లాహ్'కు విధేయులవటం (ఇస్లాం) మాత్రమే

ఇప్పటిదాకా ఈ ప్రపంచంలో వచ్చిన ప్రవక్తలందరూ ఇచ్చిన సందేశం ఇస్లాం మాత్రమే.

దీని గురించి దివ్యా ఖురాన్'లో అల్లా ఇలా సెలవిస్తున్నాడు.

﴿وَمَآ أَرْسَلْنَا مِن قَبْلِكَ مِن رَّسُولٍ إِلَّا نُوحِىٓ إِلَيْهِ أَنَّهُۥ لَآ إِلَٰهَ إِلَّآ أَنَا۠ فَٱعْبُدُونِ ﴾ [الأنبياء: ٢٥]

మరియు మేము, నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా: "నిశ్చయంగా, నేను (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్యుడు లేడు! కావున మీరు నన్నే (అల్లాహ్ నే) ఆరాధించండి." అని దివ్యజ్ఞానం (వహీ) ఇచ్చిపంపాము

మరో చోట ఇలా సెలవిస్తున్నాడు:

﴿إِنَّآ أَوْحَيْنَآ إِلَيْكَ كَمَآ أَوْحَيْنَآ إِلَىٰ نُوحٍ وَٱلنَّبِيِّـۧنَ مِنۢ بَعْدِهِۦ ۚ وَأَوْحَيْنَآ إِلَىٰٓ إِبْرَٰهِيمَ وَإِسْمَٰعِيلَ وَإِسْحَٰقَ وَيَعْقُوبَ وَٱلْأَسْبَاطِ وَعِيسَىٰ وَأَيُّوبَ وَيُونُسَ وَهَٰرُونَ وَسُلَيْمَٰنَ ۚ وَءَاتَيْنَا دَاوُۥدَ زَبُورًا ﴿١٦٣﴾ وَرُسُلًا قَدْ قَصَصْنَٰهُمْ عَلَيْكَ مِن قَبْلُ وَرُسُلًا لَّمْ نَقْصُصْهُمْ عَلَيْكَ ۚ وَكَلَّمَ ٱللَّهُ مُوسَىٰ تَكْلِيمًا ﴿١٦٤﴾ رُّسُلًا مُّبَشِّرِينَ وَمُنذِرِينَ لِئَلَّا يَكُونَ لِلنَّاسِ عَلَى ٱللَّهِ حُجَّةٌۢ بَعْدَ ٱلرُّسُلِ ۚ وَكَانَ ٱللَّهُ عَزِيزًا حَكِيمًا ﴿١٦٥﴾﴾ [النساء: ١٦٣ – ١٦٥]

(ఓ ప్రవక్తా!) నిశ్చయంగా, మేము నూహ్ కు మరియు అతని తర్వాత వచ్చిన ప్రవక్తలకు సందేశం (వహీ) పంపినట్లు, నీకు కూడా సందేశం పంపాము. మరియు మేము ఇబ్రాహీమ్, ఇస్మాయీల్, ఇస్ హాఖ్, యాఖూబ్ లకు మరియు అతని సంతతి వారికి మరియు ఈసా, అయ్యూబ్, యూనుస్, హారూన్ మరియు సులైమాన్ లకు కూడా దివ్యజ్ఞానం (వహీ) పంపాము. మరియు మేము దావూద్ కు జబూర్ గ్రంథాన్ని ప్రసాదించాము.మరియు వాస్తవంగా, మేము పంపిన ప్రవక్తలలో కొందరి గాథలను నీకు తెలిపాము మరియు ఇతర ప్రవక్తలను గురించి మేము నీకు తెలుపలేదు. మరియు అల్లాహ్ మూసాతో నేరుగా మాట్లాడాడు.

(మేము) ప్రవక్తలను శుభవార్తలు ఇచ్చేవారిగా మరియు హెచ్చరికలు చేసే వారిగా పంపాము. ప్రవక్తల (ఆగమనం) తరువాత, అల్లాహ్ కు ప్రతికూలంగా వాదించటానికి, ప్రజలకు ఏ సాకూ మిగల కూడదని! మరియు అల్లాహ్ సర్వ శక్తిమంతుడు, మహా వివేచనాపరుడు.

తన ప్రవక్తలైన నూహ్, ఇబ్రాహీం, ఇస్ హాక్, యాకూబ్, దావూద్, సులైమాన్, అయ్యూబ్, యూసుఫ్, మూసా, హారూన్, జకరియా, యహ్యా, ఈసా, ఇల్యాస్, ఇస్మాయీల్, యసా, యూనుస్, లూత్ అలైహిముస్సలాం వారిని ప్రస్తావించిన పిదప అల్లా ఇలా సెలవిస్తున్నాడు:

﴿أُوْلَٰٓئِكَ ٱلَّذِينَ هَدَى ٱللَّهُۖ فَبِهُدَىٰهُمُ ٱقۡتَدِهۡۗ قُل لَّآ أَسۡـَٔلُكُمۡ عَلَيۡهِ أَجۡرًاۖ إِنۡ هُوَ إِلَّا ذِكۡرَىٰ لِلۡعَٰلَمِينَ﴾ [الأنعام: ٩٠]

ఇలాంటి వారే అల్లాహ్ మార్గదర్శకత్వం పొందినవారు. కావున నీవు వారి మార్గాన్నే అనుసరించు. వారితో ఇలా అను: "నేను దీనికి బదులుగా మీ నుంచి ఎలాంటి ప్రతిఫలాన్ని అడగను. ఇది కేవలం సర్వ లోకాల (వారి) కొరకు ఒక హితోపదేశం మాత్రమే."

మౌలికంగా ప్రవక్తలందరి ధర్మ సందేశం ఒక్కటే, వ్యత్యాసం ఏమైనా ఉంటే కొన్ని పాక్షిక విషయాలలో మాత్రమే ఉంటుంది, ఇది తప్ప మౌలికంగా దాని "అసలు" మాత్రం మారదు.

బనీ ఇస్రాయీల్ జాతిలో అల్లా తన ప్రవక్త మూసా మరియు ప్రవక్త ఈసా ఇరువురినీ పంపించాడు. ప్రవక్త ఈసా వారిపై అవతరించిన ఇంజీల్ గ్రంథం ప్రవక్త మూసా వారి పై అవతరించిన తౌరాత్ గ్రంథంలోని కొన్ని అంశాలను రద్దు చేసింది.

ప్రవక్త ఈసా అలైహిస్సలాం వారు తన జాతి వారికి ఇలా తెలియజేశారు:

﴿وَمُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ ٱلتَّوْرَىٰةِ وَلِأُحِلَّ لَكُم بَعْضَ ٱلَّذِى حُرِّمَ عَلَيْكُمْ ۚ وَجِئْتُكُم بِـَٔايَةٍ مِّن رَّبِّكُمْ فَٱتَّقُوا۟ ٱللَّهَ وَأَطِيعُونِ﴾ [آل عمران: ٥٠]

"మరియు నేను, ప్రస్తుతం తౌరాత్'లో (మిగిలి ఉన్న సత్యాన్ని) ధృవ పరచటానికి మరియు పూర్వం మీకు నిషేధించబడిన (హరామ్ చేయబడిన) కొన్ని వస్తువులను ధర్మసమ్మతం (హలాల్) చేయటానికి (వచ్చాను). మరియు నేను మీ ప్రభువు తరఫు నుండి మీ వద్దకు అద్భుత సూచనలు (ఆయాత్) తీసుకొని వచ్చాను, కావున మీరు అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి మరియు నన్ను అనుసరించండి

ప్రవక్త మూసా మరియు ఈసా అలైహిముస్సలమ్ వారు ఒకే జాతిలో పంపబడినప్పటికీ కొన్ని శాసనాలలో మనకు మార్పులు కనిపిస్తాయి, ఒకే జాతికి చెందిన ప్రవక్తలలోని శాసనాలలో మార్పు కనిపిస్తున్నప్పుడు పూర్తిగా జాతికి జాతే మారిపోతున్నప్పుడు సంభవించే మార్పుల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

కాలక్రమంలో కొందరు తమకు ఇష్టమొచ్చినట్లుగా దైవశాసనాలలో (షరీయత్) లో మార్పులు, చేర్పులు చేసేశారు, చివరికి అవి క్రమంగా తమ అసలు స్వరూపాన్ని కోల్పోయాయి.

దీని గురించే అల్లా ఇలా ప్రస్తావిస్తున్నాడు:

﴿وَإِنَّ مِنْهُمْ لَفَرِيقًا يَلْوُۥنَ أَلْسِنَتَهُم بِٱلْكِتَٰبِ لِتَحْسَبُوهُ مِنَ ٱلْكِتَٰبِ وَمَا هُوَ مِنَ ٱلْكِتَٰبِ وَيَقُولُونَ هُوَ مِنْ عِندِ ٱللَّهِ وَمَا هُوَ مِنْ عِندِ ٱللَّهِ وَيَقُولُونَ عَلَى ٱللَّهِ ٱلْكَذِبَ وَهُمْ يَعْلَمُونَ﴾ [آل عمران: ٧٨]

మరియు అది గ్రంథం లోనిదని భావించాలని వాస్తవానికి వారిలో కొందరు తమ నాలుకలను త్రిప్పి గ్రంథాన్ని చదువుతారు, కాని (నిజానికి) అది గ్రంథం లోనిది కాదు; మరియు వారు: "అది అల్లాహ్ దగ్గర నుండి వచ్చింది." అని అంటారు, కాని అది (నిజానికి) అల్లాహ్ దగ్గర నుండి వచ్చింది కాదు, మరియు వారు తెలిసి కూడా అల్లాహ్ పై అబద్ధాలు పలుకుతున్నారు

మరో చోట అల్లా ఇలా సెలవిస్తున్నాడు:

﴿يُحَرِّفُونَ ٱلْكَلِمَ عَن مَّوَاضِعِهِۦ﴾ [النساء: ٤٦]

పదాలను వాటి సంధార్భాల నుండి తారుమారు చేసి చేయడం.

ఈ మార్పులూ, చేర్పులు ప్రజలకు మరియు సత్యానికి మధ్య పెద్ద అవరోధాన్ని సృష్టించాయి, అసలు యదార్థం కప్పివేయబడింది, దీనిని సరిదిద్దాడానికి ధర్మాన్ని మరలా అవతరింపజేయాలని సర్వ సృష్టికర్త అయిన అల్లా తలచాడు,

దీనికోసం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఎన్నుకున్నాడు, ఇదివరకి లేని కొత్త ధర్మాన్ని అల్లా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై అవతరింపజేయలేదు, ఆది కాలం నుండి ప్రవక్తలందరికీ అందిస్తూ వచ్చిన ఇస్లాంనే అల్లా మహనీయ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికీ అందించాడు, ఏ కాలంలోనూ అల్లా  ఇస్లాం తప్ప మరే ధర్మాన్ని అంగీకరించడు.

﴿ وَمَن يَبْتَغِ غَيْرَ ٱلْإِسْلَٰمِ دِينًا فَلَن يُقْبَلَ مِنْهُ وَهُوَ فِى ٱلْءَاخِرَةِ مِنَ ٱلْخَٰسِرِينَ ﴾ [آل عمران: ٨٥]

మరియు ఎవడైనా అల్లాహ్ కు విధేయత (ఇస్లాం) తప్ప ఇతర ధర్మాన్ని అవలంబించగోరితే అది ఏ మాత్రమూ స్వీకరించబడదు మరియు అతడు పరలోకంలో నష్టపడేవారిలో చేరుతాడు

మానవులు, జిన్నాతులు, అరబ్బులు, అరబ్బేతరులు అందరిపైపు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ప్రవక్తగా చేసి పంపించాడు ఆ సర్వసృష్టికర్త.

﴿ وَمَآ أَرْسَلْنَٰكَ إِلَّا كَآفَّةً لِّلنَّاسِ بَشِيرًا وَنَذِيرًا وَلَٰكِنَّ أَكْثَرَ ٱلنَّاسِ لَا يَعْلَمُونَ ﴾ [سبأ: ٢٨]

మరియు (ఓ ముహమ్మద్!) మేము నిన్ను సర్వమానవులకు శుభవార్తనిచ్చే వానిగా మరియు హెచ్చరిక చేసేవానిగా మాత్రమే పంపాము.

**"وَالَّذِي نَفْسُ مُحَمَّد بِيَده، لاَ يَسْمَعُ بِي أحد من هذه الأمة لا يَهُودِيٌّ، وَلاَ نَصْرَانِيٌّ، ثُمَّ يَمُوتُ وَلَمْ يُؤْمِنْ بالَّذِي أُرْسِلْتُ به إلاَّ كانَ منْ أَصْحَاب النار"** (مسلم ١٥٣)

సహీ హదీసులో అబూ హురైరా రదియల్లాహు అన్హు వారు ఇలా ఉల్లేఖిస్తున్నారు : ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : "ఎవరి చేతిలో అయితే ఈ ముహమ్మద్ ప్రాణం ఉందో ఆయన పై ప్రమాణం చేసి చెబుతున్నాను, ఈ ఉమ్మత్'లో ఏ ఒక్క యూదుడు కానీ, క్రైస్తవుడు కానీ నాకు పంపబడిన ఈ సందేశాన్ని గ్రహించి దానిని విశ్వసించకపోతే ఖచ్చితంగా నరకవాసులలో చేరతాడు. (ముస్లిం)

అల్లా ఖురాన్'ను ఎటువంటి మార్పులు చేర్పులు లేకుండా కాపాడాడు, అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿ إِنَّا نَحْنُ نَزَّلْنَا ٱلذِّكْرَ وَإِنَّا لَهُۥ لَحَٰفِظُونَ ﴾ [الحجر: ٩]

నిశ్చయంగా మేమే ఈ జ్ఞాపిక(ఖురాన్)ను అవతరింపచేసాము మరియు నిశ్చయంగా మేమే దీనిని కాపాడేవారము.

# రెండవ విభాగం

దైవగ్రంథమైన ఖురాను మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి హదీసు రూపంలో ఉన్న ఇస్లాంను అల్లా మాత్రమే వివరిస్తాడు, ఈ రెండింటిలో తన ఉద్దేశాలను అల్లా మాత్రమే తెలియజేస్తాడు, మనుషులలో ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్సల్లామ్ వారి కన్నా ఉత్తమమైన వ్యక్తి ఎవరూ లేరు, అయినప్పటికీ వారు (సల్లల్లాహు అలైహి వసల్లం) తన ప్రభువు తరపున అందిన సందేశాన్ని ప్రజలకు అందించే ఒక ప్రవక్త మాత్రమే.

తన దివ్య వచనంలో అల్లా ఇలా సెలవిస్తున్నాడు:

﴿يَٰٓأَيُّهَا ٱلرَّسُولُ بَلِّغۡ مَآ أُنزِلَ إِلَيۡكَ مِن رَّبِّكَ﴾ [المائدة: ٦٧]

ఓ ప్రవక్తా! నీవు నీ ప్రభువు తరఫు నుండి నీపై అవతరింపజేయబడిన దానిని తెలియజేయి

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి బాధ్యత సందేశాన్ని అందించడం, చేర్చడం మాత్రమే:

﴿وَمَا عَلَى ٱلرَّسُولِ إِلَّا ٱلۡبَلَٰغُ ٱلۡمُبِينُ﴾ [النور: ٥٤]

మరియు సందేశహరుని బాధ్యత కేవలం స్పష్టంగా సందేశాన్ని అందజేయటం మాత్రమే

ఈ సందేశాన్ని విశదపరిచే, వివరించే బాధ్యత మాత్రం అల్లాదే, దీని గురించి అల్లా ఇలా సెలవిస్తున్నాడు:

﴿فَإِذَا قَرَأۡنَٰهُ فَٱتَّبِعۡ قُرۡءَانَهُۥ ۝١٨ ثُمَّ إِنَّ عَلَيۡنَا بَيَانَهُۥ﴾ [القيامة: ١٨ – ١٩]

కావున మేము దీనిని పఠించినప్పుడు నీవు ఆ పారాయణాన్ని శ్రద్ధగా అనుసరించు.ఇక దాని భావాన్ని అర్థమయ్యేలా చేయటం మా బాధ్యతే!

మహనీయ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సున్నతు (హదీసులు) కూడా అల్లా తరుపున దైవవాణి (వహీ) లో భాగమే.

దీని గురించి అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు.

﴿وَمَا يَنطِقُ عَنِ ٱلۡهَوَىٰٓ ۝٣ إِنۡ هُوَ إِلَّا وَحۡيٞ يُوحَىٰ﴾ [النجم: ٣ – ٤]

మరియు అతను తన మనోవాంఛలను అనుసరించి కూడా మాట్లాడడు. అది (అతను పలుకుతున్నది) అతనిపై అవతరింపజేయబడిన దివ్యజ్ఞానం (వహీ) మాత్రమే.

మహనీయ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఎదుట ఏదైనా ప్రశ్న వస్తే ఇదివరకి వారి ప్రభువు తరపున తెలిసి ఉన్న జ్ఞానం నుండి సమాధానమిస్తారు లేకుంటే దైవవాణి కోసం ఎదురు చూస్తారు తప్పిస్తే స్వతహాగా ఏమీ చెప్పరు.

గమనించదగ్గ విషయమేమంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అత్యంత సమీపంగా వారి సహచరులు అర్థం చేసుకున్నంతగా మరెవరూ అర్థం చేసుకోలేరు, కావున ఖురాను యొక్క భావాలను, అర్థాలను సహాబీలు అర్థం చేసుకున్నవి మనకు ఆధారాలుగా పరిగణించబడతాయి.

హలాల్, హరామ్ మరియు అన్ని దైవశాసనాలను కేవలం అల్లా మాత్రమే నిర్ణయిస్తాడు, ఆయన మాత్రమే శాసనాలు చేస్తాడు, వీటిలో పూర్తి నిర్ణయాధికారం కేవలం అతనికి మాత్రమే ఉంటుంది, ఎవరైనా ఈ శాసనాదికారాలను ఈ సృష్టిలో మరెవరికైనా ఆపాదిస్తే లేదా ఇతరులు కూడా ఇలాంటి అధికారాలు కలిగి ఉంటారని విశ్వసిస్తే మాత్రం దైవాదేశాలలో ఇతరులను సాటి కల్పించడం, అవిశ్వాసానికి పాల్పడడం అవుతుంది, ఇందులో ఎటువంటి సందేహం లేదు.

అల్లాహ్ తను ఏ అర్థాన్నైతే కోరుకున్నాడో, ఏ ఉద్దేశాన్నైతే తలచాడో దానినే తన దివ్య గ్రంథంలో

అవతరింపజేశాడు. ఆయన లేదా ఎవరినైతే ఆయన అనుమతించాడో వారు మాత్రమే దీనిని వివరిస్తారు.

ఖురానును అధ్యయనం చేస్తూ దాని అర్థాన్ని గ్రహించేవారు రెండు షరతులకు లోబడి ఉండవలసి ఉంటుంది.

- ఖురాను యొక్క పదాలు మరియు వాఖ్యాలలో అరబీ భాష యొక్క మౌలిక భావపరిధి నుండి బయటకు వెళ్లకూడదు.
- ఖురానులో స్పష్టంగా వివరించబడిన భావానికి వ్యతిరేకంగా అతని అర్థం ఉండకూడదు.

అల్లా ఇలా పలికాడని ఆపాదించబడే ప్రతీదీ ఆయన చెప్పినది, ఆయన ద్వారా ఉద్దేశించబడినది కాదు. గ్రంధవాసులు (యూధులు, క్రైస్తవులు ) తమ గ్రంధాలలో

దానిలో ఉద్దేశింపబడని అర్థాలలో అతిశయోక్తికి పాల్పడి మార్గభ్రష్టులయ్యారు, చాలా స్పష్టంగా ఉన్న అర్థాన్ని అస్పష్టంగా ఉన్నట్టు మరియు అస్పష్టంగా ఉన్న అర్థాన్ని స్పష్టంగా ఉన్నట్టు  తమకు అనుగుణంగా వక్రీకరించి అర్థాలను వివరించారు వారు.

దీని గురించి అల్లా తన గ్రంథంలో ఇలా సెలవిచ్చాడు :

﴿وَإِنَّ مِنۡهُمۡ لَفَرِيقٗا يَلۡوُۥنَ أَلۡسِنَتَهُم بِٱلۡكِتَٰبِ لِتَحۡسَبُوهُ مِنَ ٱلۡكِتَٰبِ وَمَا هُوَ مِنَ ٱلۡكِتَٰبِ
وَيَقُولُونَ هُوَ مِنۡ عِندِ ٱللَّهِ وَمَا هُوَ مِنۡ عِندِ ٱللَّهِ وَيَقُولُونَ عَلَى ٱللَّهِ ٱلۡكَذِبَ وَهُمۡ يَعۡلَمُونَ﴾ [آل عمران: ٧٨]

మరియు వారిలో కొందరు అది గ్రంథం లోనిదని భావించాలని, వాస్తవానికి వారిలో కొందరు తమ నాలుకలను త్రిప్పి గ్రంథాన్ని చదువుతారు, కాని (నిజానికి) అది గ్రంథం లోనిది కాదు; మరియు వారు: "అది అల్లాహ్ దగ్గర నుండి వచ్చింది." అని అంటారు, కాని అది (నిజానికి) అల్లాహ్ దగ్గర నుండి వచ్చింది కాదు, మరియు వారు తెలిసి కూడా అల్లాహ్ పై అబద్ధాలు పలుకుతున్నారు.

﴿يَلۡوُۥنَ أَلۡسِنَتَهُم بِٱلۡكِتَٰبِ﴾

వాస్తవానికి వారిలో కొందరు తమ నాలుకలను త్రిప్పి గ్రంథాన్ని చదువుతారు

﴿لِتَحۡسَبُوهُ﴾

'అది గ్రంథంలోని భాగమేనని భావించాలని'

ఈ విధంగా వారు సత్యాన్ని మార్చి మార్గభ్రష్టత కలిగించారు.

# మూడవ విభాగం

అల్లా యొక్క హక్కు :

ఆరాధనను అన్ని విధాలుగా కేవలం అల్లాకు మాత్రమే ప్రత్యేకం చేయడాన్ని అల్లా యొక్క హక్కు అంటారు.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿وَإِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ لَّا إِلَٰهَ إِلَّا هُوَ الرَّحْمَٰنُ الرَّحِيمُ﴾ [البقرة: ١٦٣]

మరియు మీ ఆరాధ్యదైవం కేవలం ఆ అద్వితీయుడు (అల్లాహ్) మాత్రమే. ఆయన తప్ప! మరొక ఆరాధ్యదేవుడు లేడు, అనంత కరుణా మయుడు, అపార కరుణా ప్రదాత.

మనస్సు, నోరు, కర్మలు ఈ మూడింటిలో దేనితోనూ అల్లాకు సాటి కలిపించకూడదు.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿وَاعْبُدُوا اللَّهَ وَلَا تُشْرِكُوا بِهِ شَيْئًا﴾ [النساء: ٣٦]

మరియు మీరు అల్లాహ్'నే ఆరాధించండి మరియు ఎవ్వరినీ ఆయనకు భాగస్వాములుగా సాటి కల్పించకండి.

పెద్దతరహా బహుదైవారాధన మనిషి చేసే ఏ పుణ్యకార్యాన్నీ మిగల్చదు, అది అన్నింటినీ నశింపజేస్తుంది.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿وَلَقَدْ أُوحِيَ إِلَيْكَ وَإِلَى الَّذِينَ مِن قَبْلِكَ لَئِنْ أَشْرَكْتَ لَيَحْبَطَنَّ عَمَلُكَ وَلَتَكُونَنَّ مِنَ الْخَاسِرِينَ﴾ [الزمر: ٦٥]

మరియు వాస్తవానికి! నీకూ మరియు నీకంటే ముందు వచ్చిన (ప్రతి ప్రవక్తకూ) దివ్యజ్ఞానం (వహీ) ద్వారా ఇలా తెలుపబడింది: "ఒకవేళ నీవు బహుదైవారాధన (షిర్క్) చేసినట్లైతే నీ కర్మలన్నీ వ్యర్థమై పోతాయి మరియు నిశ్చయంగా, నీవు నష్టానికి గురి అయిన వారిలో చేరిపోతావు."

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారితోనే అల్లా ఇలా సంబోధిస్తుంటే ఇక ఇతరుల సంగతి ఏమిటనేది గమనించాలి.

దాసుడు మనస్ఫూర్తిగా ప్రశ్చాత్తాపం చెందనిదే అల్లా అతని ఈ బహుదైవారాధనా పాపాన్ని క్షమించడు.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿ إِنَّ ٱللَّهَ لَا يَغۡفِرُ أَن يُشۡرَكَ بِهِۦ وَيَغۡفِرُ مَا دُونَ ذَٰلِكَ لِمَن يَشَآءُ ﴾ [النساء: ٤٨]

నిశ్చయంగా, అల్లాహ్ తనకు భాగస్వామిని (సాటిని) కల్పించటాన్ని ఏ మాత్రమూ క్షమించడు. మరియు అది తప్ప దేనిని (ఏ పాపాన్ని) అయినా, ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు

మరోచోట ఇలా సెలవిస్తునాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ كَفَرُواْ وَصَدُّواْ عَن سَبِيلِ ٱللَّهِ ثُمَّ مَاتُواْ وَهُمۡ كُفَّارٞ فَلَن يَغۡفِرَ ٱللَّهُ لَهُمۡ ﴾ [محمد: ٣٤]

నిశ్చయంగా, సత్యాన్ని తిరస్కరిస్తూ ప్రజలను అల్లాహ్ మార్గం నుండి నిరోధిస్తూ వుండి, సత్యతిరస్కారులుగానే మరణించిన వారిని అల్లాహ్ ఎంత మాత్రం క్షమించడు

బహుదైవారాధనలోనే చనిపోయే వారు నరకానికి అర్పితం కావలసిందే.

దీనిగురించి అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిస్తున్నాడు.

﴿ وَمَن يَرۡتَدِدۡ مِنكُمۡ عَن دِينِهِۦ فَيَمُتۡ وَهُوَ كَافِرٞ فَأُوْلَٰٓئِكَ حَبِطَتۡ أَعۡمَٰلُهُمۡ فِي ٱلدُّنۡيَا
وَٱلۡأٓخِرَةِۖ وَأُوْلَٰٓئِكَ أَصۡحَٰبُ ٱلنَّارِۖ هُمۡ فِيهَا خَٰلِدُونَ ﴾ [البقرة: ٢١٧]

"మరియు మీలో ఎవరైనా మతభ్రష్టులై సత్యతిరస్కారులుగా మరణిస్తే, అలాంటి వారి మంచిపనులన్నీ ఇహపర లోకాలలో రెండింటిలోనూ వృథా అవుతాయి. మరియు అలాంటి వారు నరకాగ్ని వాసులవుతారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు"

﴿ إِنَّ ٱلَّذِينَ كَفَرُواْ وَمَاتُواْ وَهُمۡ كُفَّارٌ أُوْلَٰٓئِكَ عَلَيۡهِمۡ لَعۡنَةُ ٱللَّهِ وَٱلۡمَلَٰٓئِكَةِ وَٱلنَّاسِ أَجۡمَعِينَ ﴾ [البقرة: ١٦١]

"నిశ్చయంగా ఎవరైతే సత్యతిరస్కారులై, ఆ తిరస్కారంలోనే మృతి చెందుతారో, అలాంటి వారిపై అల్లాహ్ యొక్క శాపం (బహిష్కారం) ఉంటుంది మరియు దేవదూతల మరియు సర్వమానవుల యొక్క శాపముంటంది"

కొన్ని సందర్భాలలో ఒక అవిశ్వాసి తోటి మానవులకు లాభం కలిగించే మంచి

నైజం కలవాడై  ఉండవచ్చు, సమాజ సేవ చేయడం వంటివి చేస్తూ ఉండవచ్చు. అయితే తోటి మనుషులకు సహాయ సహకారాలు అందించే అతని ఈ నైజాన్ని అల్లా ముందు నుంచే ఆ వ్యక్తికి ఆధీనపరచి  ఉన్నాడు, ఇది సహజమైన నైజం. ఇతరులకు ప్రయోజనాన్ని కలిగించే ఇటువంటి నైజాన్ని అల్లా తన ఈ సృష్టిలో ఎన్నింటికో ఇచ్చి ఉన్నాడు. ఉదాహరణకు సూర్య చంద్రులు, గాలులు, మేఘాలు వగైరా ఇవన్నీ జనజీవనానికి ఎంతో మేలునూ, ప్రయోజనాన్ని కలిగిస్తున్నాయి.

అయితే ఇక్కడ ఒక వ్యక్తి యొక్క మంచి నైజం విషయంలో ఎటువంటి సమస్య లేదు, అతని మంచి నైజాన్ని తిరస్కరించడం లేదు, అతని ప్రయోజనకరమైన ఈ స్వభావం హర్షించదగ్గదే. కానీ అవిశ్వాసం(కుఫ్ర్) అనేది 'దైవ తిరస్కరణ'కు సంబంధించినది, సర్వసృష్టికర్త అయిన, ఏకేశ్వరుడైన అల్లా యొక్క నిరాకరణతో అవిశ్వాసం ఏర్పడుతుంది తప్పిస్తే ఈ మంచి నైజాన్ని తిరస్కరించడం వల్ల కాదు. అతడు దైవ శిక్షకు అర్హుడయ్యేది తన సృష్టికర్తను తిరస్కరించడం వల్లనే కానీ తన ఈ మంచి స్వభావాన్ని తిరస్కరించడం వల్ల కాదు.

# నాల్గవ విభాగం

విశ్వాసం (ఈమాన్) మరియు అవిశ్వాసం (కుఫ్ర్) ఈ రెండూ అల్లా యొక్క రెండు విధాన నిర్ణయాలు మరియు శాసనాల పేర్లు. వీటిని కేవలం అల్లా మాత్రమే నిర్ణయిస్తాడు మరియు అవతరింపజేస్తాడు.

స్పష్టమైన కారణం లేకుండా ఒకరి విషయంలో అవిశ్వాసి (కుఫ్ర్) అని నిర్ధారణకు రాకూడదు. మనం గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ప్రపంచంలో రెండే రెండు రకాల మనుషులున్నారు, మూడో రకం వారు లేరు.

ఒకరు విశ్వాసులు మిగితావారందరూ అవిశ్వాసులు.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿هُوَ ٱلَّذِى خَلَقَكُمْ فَمِنكُمْ كَافِرٌ وَمِنكُم مُّؤْمِنٌ ۚ وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ﴾ [التغابن: ٢]

ఆయనే మిమ్మల్ని సృష్టించాడు. మీలో కొందరు సత్యతిరస్కారులున్నారు మరియు మీలో కొందరు విశ్వాసులున్నారు

వీటి నియమాలను అల్లా తన దివ్యఖురాను మరియు హదీసులలో అవతరింపజేశాడు.

ఇక మునాఫికీన్(కపట విశ్వాసు)ల విషయానికి వస్తే మనస్సులో అవిశ్వాసం(కుఫ్ర్) దాచుకొని తమనితాము విశ్వాసులుగా చెప్పుకునే వారిని మునాఫికీన్'లు అంటారు. అనగా అల్లాపై, ఆయన గ్రంధం పై, ఆయన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై విశ్వాసాన్ని పైపైన ప్రదర్శిస్తూ లోలోపల వీటన్నిటినీ తిరస్కరించేవారు. ఈ తరహా కపట విశ్వాసాన్ని పెద్దతరహా కపటవిశ్వాసం (అన్నిఫాక్ అల్'అక్బర్) అంటారు, నిజానికి పెద్దతరహా నిఫాఫ్ అంటే అది కుఫ్ర్ కోవకే చెందుతుంది.

- మరో రకం నిఫాక్ : వీరు ముస్లిములు అయి ఉంటారు కానీ లోపల అవిధేయతను దాచుకొని పైన విధేయతను ప్రదర్శిస్తారు. ఇది పైకి నిజాయితీని కనబరుస్తూ లోపల మోసానికి పాల్పడడం వంటిది.
- అలాగే ఇలాంటి మరో ఉదాహరణ : మాటలలో ఒకటి చెప్పడం మరియు

మనస్సులో దానికి వ్యతిరేకమైనది కలిగి ఉండడం. అయితే దీనిని చిన్న తరహా నిఫాక్(కపట విశ్వాసం) అంటారు.

వారు బయట జనాలకు కనబరిచే దాన్ని బట్టే మునాఫిక్'లు కూడా సాధారణ ముస్లిములుగా పరిగణించబడతారు.

విశ్వాసి యొక్క ప్రాణం మరియు ధనం నిషిద్ధమైనది: అనగా ఒక విశ్వాసి యొక్క ధన ప్రాణాలను భంగం కలిగించకూడదు, అయితే యుద్ధంలో మిమ్మల్ని నిర్మూలించడానికి వచ్చే అవిశ్వాసి ధన, ప్రాణాలు మాత్రం నిషిద్ధం కాదు.

ఒడంబడిక, శరణు ఇవ్వడం, ఇస్లామీయ ప్రభుత్వానికి ట్యాక్సు కట్టి ఉండే "జిమ్మీ" లాంటి పరిస్థితులలో ఉండే అవిశ్వాసుల(కాఫిర్ల)ను అన్ని రకాల రక్షణ ఇవ్వడం జరుగుతుంది.

తోటి విశ్వాసిని హత్య చేసిన లేదా వివాహానంతరం వ్యభిచరించిన ముస్లిముకు మరణ శిక్ష విధించడం జరుగుతుంది.

అల్లా ఎవరినైతే అవిశ్వాసులు(కాఫిర్లు) అని నిర్ధారించాడో వారిని కాఫిర్లు అని చెప్పే అనుమతి ఉంది.

ఉదాహరణకు:

- అల్లా మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం వారిని) తిరస్కరించిన వాడు.
- అల్లా మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం వారిని) అవహేళన చేసినవాడు,

﴿قُلْ أَبِاللَّهِ وَءَايَٰتِهِۦ وَرَسُولِهِۦ كُنتُمْ تَسْتَهْزِءُونَ ۝٦٥ لَا تَعْتَذِرُوا۟ قَدْ كَفَرْتُم بَعْدَ إِيمَٰنِكُمْ ۚ إِن نَّعْفُ عَن طَآئِفَةٍ مِّنكُمْ نُعَذِّبْ طَآئِفَةًۢ بِأَنَّهُمْ كَانُوا۟ مُجْرِمِينَ﴾ [التوبة: ٦٥ - ٦٦]

నీవు వారిని అడిగితే వారు తప్పక: "మేము కేవలం కాలక్షేపానికి మరియు పరిహాసానికి మాత్రమే ఇలా మాట్లాడుతున్నాము." అని సమాధానమిస్తారు. వారితో అను: "ఏమీ? మీరు అల్లాహ్'తో మరియు ఆయన సూచనలతో (ఆయతులతో) మరియు ఆయన ప్రవక్తతో వేళాకోళం చేస్తున్నారా?

ఇక మీరు సాకులు చెప్పకండి, వాస్తవానికి మీరు విశ్వసించిన తరువాత సత్యాన్ని తిరస్కరించారు." మీలో కొందరిని మేము క్షమించినా ఇతరులను తప్పకుండా శిక్షిస్తాము, ఎందుకంటే వాస్తవానికి వారు అపరాధులు.

- అల్లా మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారితో శతృత్వం వహించినవాడు

- ఇస్లాంకు చెందిన ఏదైనా ఆదేశాన్ని తిరస్కరించినవాడు.

﴿ إِنَّمَا يَفْتَرِي ٱلْكَذِبَ ٱلَّذِينَ لَا يُؤْمِنُونَ بِـَٔايَٰتِ ٱللَّهِ ۖ وَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلْكَٰذِبُونَ ﴾
[النحل: ١٠٥]

నిశ్చయంగా, అల్లాహ్ సూచనలను (ఆయాత్'లను) విశ్వసించని వారు అబద్ధాలను కల్పిస్తున్నారు. మరియు అలాంటివారు! వారే అసత్యవాదులు.

- అల్లా పై అబాండం మోపినవాడు: దీని గురించి అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿ وَمَنْ أَظْلَمُ مِمَّنِ ٱفْتَرَىٰ عَلَى ٱللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ بِٱلْحَقِّ لَمَّا جَآءَهُۥٓ ۚ أَلَيْسَ فِى جَهَنَّمَ مَثْوًى لِّلْكَٰفِرِينَ ﴾ [العنكبوت: ٦٨]

మరియు అల్లాహ్ మీద అబద్ధాలు కల్పించే వాని కంటే, లేక తన వద్దకు సత్యం వచ్చినపుడు దానిని అబద్ధమని తిరస్కరించే వాని కంటే, ఎక్కువ దుర్మార్గుడు ఎవడు? ఏమీ? ఇలాంటి సత్యతిరస్కారులకు నరకమే నివాసస్థలం కాదా?

- సృష్టికర్త అయిన అల్లాకు చేయాల్సిన ఆరాధనను ఇతరులకు చేసేవాడు.

దీని గురించి అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿ وَمَن يَدْعُ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَ لَا بُرْهَٰنَ لَهُۥ بِهِۦ فَإِنَّمَا حِسَابُهُۥ عِندَ رَبِّهِۦٓ ۚ إِنَّهُۥ لَا يُفْلِحُ ٱلْكَٰفِرُونَ ﴾ [المؤمنون: ١١٧]

ఇక ఎవడైనా అల్లాహ్ తో పాటు మరొక దైవాన్ని - తన వద్ద దాని కొరకు ఎలాంటి ఆధారం లేకుండానే - ప్రార్థిస్తాడో, నిశ్చయంగా అతని లెక్క అతని ప్రభువు వద్ద ఉంది. నిశ్చయంగా, సత్యతిరస్కారులు సాఫల్యము పొందలేరు.

- పూర్తిగా అల్లాయేతరులను ఆరాధించినా లేదా ఇతరులను మధ్యవర్తిగా పెట్టినా ఈ రెండూ అవిశ్వాసం (కుఫ్ర్) కోవకే చెందుతాయి. దీని గురించి అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿ وَيَعْبُدُونَ مِن دُونِ ٱللَّهِ مَا لَا يَضُرُّهُمْ وَلَا يَنفَعُهُمْ وَيَقُولُونَ هَٰٓؤُلَآءِ شُفَعَٰٓؤُنَا عِندَ ٱللَّهِ ۚ قُلْ أَتُنَبِّـُٔونَ ٱللَّهَ بِمَا لَا يَعْلَمُ فِى ٱلسَّمَٰوَٰتِ وَلَا فِى ٱلْأَرْضِ ۚ سُبْحَٰنَهُۥ وَتَعَٰلَىٰ عَمَّا يُشْرِكُونَ ﴾ [يونس: ١٨]

మరియు వారు అల్లాహ్ ను కాదని తమకు నష్టం గానీ, లాభం గానీ కలిగించలేని వాటిని ఆరాధిస్తున్నారు. మరియు వారు ఇలా అంటున్నారు:

"వీరు మాకు అల్లాహ్ వద్ద సిఫారసు చేసేవారు." వారినడుగు: "ఏమీ? ఆకాశాలలో గానీ, భూమిలో గానీ, అల్లాహ్ ఎరుగని విషయాన్ని, మీరు ఆయనకు తెలుపగోరుతున్నారా?" ఆయన సర్వలోపాలకు అతీతుడు, మీరు సాటి కల్పించే వాటి కంటే ఆయన అత్యున్నతుడు.

❁ ఏవైతే కేవలం అల్లాకు మాత్రమే ప్రత్యేకించాలో అది ఆతరులకు ఆపాదించడం.

ఉదాహరణకు: ధర్మశాసనాలు చేయడం, హలాల్, హరాంలను నిర్ధారించడం వగైరా.

అల్లా తన ఆజ్ఞాలను, షరీయత్ శాసనాలను కూడా ఆరాధనలుగా అభివర్ణించాడు, వీటన్నిటినీ కేవలం సృష్టికర్త అయిన అల్లా మాత్రమే నిర్ధారిస్తాడు.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿إِنِ ٱلۡحُكۡمُ إِلَّا لِلَّهِۚ أَمَرَ أَلَّا تَعۡبُدُوٓاْ إِلَّآ إِيَّاهُۚ﴾ [يوسف: ٤٠]

నిశ్చయంగా ఆజ్ఞాపించే అధికారం కేవలం అల్లాహ్'కే చెందుతుంది, ఆయనను తప్ప మరొకరిని ఆరాధించరాదని ఆయన ఆజ్ఞాపించాడు.

❁ అల్లాతో పాటు ఇతరులు కూడా అగోచర జ్ఞానాన్ని (ఇల్మేగైబ్) కలిగి ఉంటారని చెప్పడం. ఉదాహరణకు: జోతిష్యం, చేతబడి వగైరా.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿قُل لَّا يَعۡلَمُ مَن فِي ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِ ٱلۡغَيۡبَ إِلَّا ٱللَّهُۚ﴾ [النمل: ٦٥]

"ఆకాశాలలోను మరియు భూమిలోను ఉన్న అగోచర విషయజ్ఞానం గలవాడు అల్లాహ్ తప్ప మరొకడు లేడు.

❁ ఈ విశ్వంలో ప్రతి చిన్న, పెద్ద విషయాన్ని కేవలం అల్లా మాత్రమే నడిపిస్తాడు, జీవన్మరణాలను అల్లా మాత్రమే నిర్ణయిస్తాడు. అయితే ఇలాంటి గుణాలు సృష్టిలో ఇతరులు కూడా కలిగి ఉంటారని విశ్వసించడం.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿أَمۡ جَعَلُواْ لِلَّهِ شُرَكَآءَ خَلَقُواْ كَخَلۡقِهِۦ فَتَشَٰبَهَ ٱلۡخَلۡقُ عَلَيۡهِمۡۚ قُلِ ٱللَّهُ خَٰلِقُ كُلِّ شَيۡءٖ وَهُوَ ٱلۡوَٰحِدُ ٱلۡقَهَّٰرُ﴾
[الرعد: ١٦]

వారు (అల్లాహ్ కు) సాటి కల్పించిన వారు కూడా అల్లాహ్ సృష్టించినట్లు ఏమైనా సృష్టించారా, అందువలన సృష్టి విషయంలో వారికి సందేహం

కలిగిందా?" వారితో అను: "అల్లాహ్'యే ప్రతిదానికి సృష్టికర్త మరియు ఆయన అద్వితీయుడు, ప్రబలుడు (తన సృష్టిపై సంపూర్ణ అధికారం గలవాడు)"

- విశ్వాసులను కాకుండా ధర్మవ్యతిరేకులను తమ మిత్రులిగా చేసుకోని వారిపట్ల ప్రేమాభిమానాలు, సహాయసహకారాలు కలిగి ఉండడం.

దీని గురించి అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿وَمَن يَتَوَلَّهُم مِّنكُمْ فَإِنَّهُۥ مِنْهُمْ ۗ إِنَّ ٱللَّهَ لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلظَّٰلِمِينَ﴾ [المائدة: ٥١]

'మీలో ఎవరు వారితో స్నేహం చేస్తాడో వాస్తవానికి అతడు వారిలో చేరినవాడై అవుతాడు".

- సత్యధర్మమైన ఇస్లాంను అర్ధంచేసుకునే, స్వీకరించే సామర్ధ్యం మరియు పరిస్థితులు ఉన్నా కూడా విముఖత చూపి ఉద్దేశపూర్వకంగా వదిలేసిన వాడు కూడా అవిశ్వాసిగానే పరిగణించబడతాడు, ఇలా చేసిన ఎడల పూర్తిగా అజ్ఞానంలో ఉన్నా కూడా అపరాధే అవుతాడు. అతడు అజ్ఞాని, తెలియనివాడు అని అనడం జరగదు, ఎందుకంటే తన ఆజ్ఞానాన్ని తొలగించుకునే అవకాశం అతనికి ఉన్నా దానిని అతడు కావాలనే వినియోగించుకోలేదు.

అందుకనే అల్లా బహుదైవారాధకుల గురించి ఇలా సెలవిస్తున్నాడు:

﴿بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ٱلْحَقَّ ۖ فَهُم مُّعْرِضُونَ﴾ [الأنبياء: ٢٤]

"కాని వారిలో చాలా మంది సత్యాన్ని గ్రహించలేదు, కావున వారు విముఖులై పోతున్నారు".

వారి యొక్క ఈ అజ్ఞానం వారు ఎంపిక చేసుకున్నదే.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿مَا خَلَقْنَا ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ وَمَا بَيْنَهُمَآ إِلَّا بِٱلْحَقِّ وَأَجَلٍ مُّسَمًّى ۚ وَٱلَّذِينَ كَفَرُوا۟ عَمَّآ أُنذِرُوا۟ مُعْرِضُونَ﴾
[الأحقاف: ٣]

మరియు సత్యాన్ని తిరస్కరించిన వారు తమకు చేయబడిన హెచ్చరిక నుండి విముఖులవు తున్నారు.

విపులంగా ధర్మాన్ని వినే, అర్ధం చేసుకునే అవకాశం కలిగినా దానికి విముఖత చూపించి తద్వారా కలిగిన ఆజ్ఞానాన్ని వారు సాకుగా చూపలేరు, ఇలాంటి ఈ లక్షణం ద్వారానే ఎన్నో జాతులు మార్గ భ్రష్టులుగా మిగిలిపోయాయి. ఇలాంటి అజ్ఞానం నిజమైన అజ్ఞానం కాదు,ఇది వారు కావాలని కల్పించుకున్న అజ్ఞానం.

అనేక మండి ధర్మ తిరస్కారుల ముఖ్య లక్షణం ఏమిటంటే వారు భూమాకాశాలలో మరియు అల్లా యొక్క శాసనాలలో ఎన్నో సూచనలను చూసి వాటిని గ్రహించే, గమనించే శక్తి ఉన్నా కూడా వాటిని గమనించకుండా ముఖం త్రిప్పుకుంటారు.

ఇలాంటి వారి గురించి అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿وَكَأَيِّن مِّنْ ءَايَةٍ فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ يَمُرُّونَ عَلَيْهَا وَهُمْ عَنْهَا مُعْرِضُونَ﴾ [يوسف: ١٠٥]

మరియు ఆకాశాలలో మరియు భూమిలో ఎన్ని సూచనలను వారు చూస్తూ ఉన్నారు. అయినా వారు (వాటిని గమనించలేక) వాటి నుండి ముఖం త్రిప్పుకుంటున్నారు

﴿وَلَوِ ٱتَّبَعَ ٱلْحَقُّ أَهْوَآءَهُمْ لَفَسَدَتِ ٱلسَّمَٰوَٰتُ وَٱلْأَرْضُ وَمَن فِيهِنَّ ۚ بَلْ أَتَيْنَٰهُم بِذِكْرِهِمْ فَهُمْ عَن ذِكْرِهِم مُّعْرِضُونَ﴾ [المؤمنون: ٧١]

వాస్తవానికి మేము వారి వద్దకు హితబోధను పంపాము, కాని వారు తమ హితబోధ నుండి ముఖం త్రిప్పుకుంటున్నారు.

ధర్మం నుండి ముఖంత్రిప్పుకొని, కావాలని తప్పించుకొని, దాని జ్ఞానాన్ని పొందకుండా ఉండడం వలన వారు 'మేము అమాయకులము' అని తప్పించుకోలేరు.

మేము అమాయకులము, మాకు తెలీదు అనే వంకతో ఈ ప్రాపంచిక జీవితంలో తోటి మానవుల హక్కుల నుండే తప్పించుకోలేరు, అలాంటిది అల్లా యొక్క హక్కుల నుండి ఎలా తప్పించుకోగలరు?

కళ్ల ముందు కనిపించిన సూచనలను గమనించకుండా, పరిశీలించకుండా సాగిపోతే మానవ బుద్ధి అసలు దేని కోసం అయితే సృష్టించబడిందో దాని అసలు లక్ష్యాన్ని విస్మరించినట్లే. అలాగే సరైన విధంగా దృష్టి పెట్టకుండా ఎంత తొందరపాటుగా వ్యవహరిస్తే అంతగా దాని లక్ష్యం నెరవేరకుండా ఉంటుంది.

﴿وَجَعَلْنَا ٱلسَّمَآءَ سَقْفًا مَّحْفُوظًا ۖ وَهُمْ عَنْ ءَايَٰتِهَا مُعْرِضُونَ﴾ [الأنبياء: ٣٢]

మరియు మేము ఆకాశాన్ని సురక్షితమైన కప్పుగా చేశాము. అయినా వారు అందులోని సూచన(ఆయాత్)ల నుండి విముఖులవుతున్నారు.

దైనందిన జీవితంలో ప్రతిరోజూ సూచనలు ఎంత స్పష్టంగా, బలంగా కనిపించినా వాటిని పట్టించుకోకపోతే గ్రహించాల్సిన దానిని గ్రహించలేరు.

దీనిగురించి అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

మనిషి ధర్మం గురించి సమగ్రంగా తెలుసుకోకుండా, దానిని పూర్తిగా విస్మరించి ఆ తరువాత 'దాని గురించి నాకు తెలీదు కాబట్టి నేను దానికి బాధ్యుడిని కాను, అందులో నా తప్పు లేదు మరియు దాని పరిణామాలతో కూడా నాకెలాంటి సంబంధం లేదు' అని అంటే మాత్రం అది అపోహ మాత్రమే, ఈ అజ్ఞానాన్ని అతను బాధ్యత వహించాల్సిందే.

కొన్ని కారణాల వల్ల కొందరు ధర్మంనుండి దూరమైపోతారు.

ఉదాహరణకు: గర్వం, తేలికగా తీసుకోవడం, ఒకరి చెప్పుడు మాటలలో రావడం వగైరా.

ధర్మ తిరస్కరణకు బదులుగా పరీక్షగా బాధలు, కష్టానష్టాలు వచ్చినప్పుడు చాలా సందర్భాల్లో ఆ గర్వం దూరమవుతుంది, నిర్లక్ష్యమత్తు వదిలి సత్యం అతని కళ్ళకు కనిపిస్తుంది తద్వారా అతను ధర్మం చెంతకు చేరడం జరుగుతుంది.

# ఐదవ విభాగం

ఈమాన్: వాక్కు(పలుకు), ఆచరణ మరియు నమ్మకం ఈ మూడింటి సమ్మిళితాన్ని ఈమాన్(విశ్వాసం) అంటారు, ఈ మూడింటిలో ఏ ఒక్కటి లోపించినా అది ఈమాన్ కోవలోకి రాదు.

ఉదాహరణకు మగ్రిబ్ నమాజులో మూడు రెకాతులలో ఏ ఒక్క రెకాతు తగ్గినా అది మగ్రిబ్ నమాజు అనబడదో అలాగే ఈమాన్'లో వాక్కు, క్రియ మరియు నమ్మకం ఈ మూడింటిలో ఏది కొరవడినా అది ఈమాన్ అనబడదు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి షరీయత్'లో ఈమాన్ యొక్క అర్థం మరియు దాని నిర్వచనం ఇదే.

ఈమాన్ యొక్క ఈ మూడు గుణాల నిర్వచనంలో మానవ సేవ చేయడం, మనస్సులో ఎటువంటి చెడులేకుండా స్వచ్ఛంగా ఉండడం, అందరికీ సహాయం చేయడం వంటి లక్షణాలు ఉద్దేశింపబడినవి కావు, ఎందుకంటే ఇవి సహజంగానే చాలా మంది నైజంలో ఉంటాయి, అసలు దేవుడినే నమ్మని నాస్తికులు కూడా ఇలాంటి భావాలు కలిగి ఉంటారు.

ఇక్కడ 'వాక్కు' మరియు 'ఆచరణ' అంటే ఇది మనస్సుకు సంబందించినది. అనగా మనోవాక్కు, మనోక్రియ.

షరీయత్'లో మనో వాక్కు అంటే ఏమిటి?:

అల్లా తప్ప వేరే ఆరాధ్యదైవం లేదని మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు అల్లా యొక్క ప్రవక్త అని మరియు వారిపై అవతరించినది సత్యధర్మమని విశ్వసించడం.

షరీయత్'లో మనోక్రియ అంటే ఏమిటి?:

అల్లా, ఆయన ప్రవక్త మరియు ఆయన అవతరింపజేసిన ధర్మం పట్ల ప్రేమ కలిగి ఉండడం, అల్లా మరియు ఆయన ప్రవక్త ఇష్టపడిన వాటిని ఇష్టపడడం, క్రియలను కేవలం అల్లా యొక్క సంతుష్ఠత కోసం మాత్రమే చేయాలి అనే సంకల్పశుద్ధి కలిగి ఉండడం.

సాధారణంగా జనాలలో ఉండే నైతికపరమైన బోధనల వరకే దీని పరిధి

పరిమితమై లేదు : ఉదాహరణకు సత్యం పలకడం, మాటసాయం చేయడం, తల్లిదండ్రులతో వినమ్రతతో మాట్లాడడం, చిరునవ్వుతో పలకరించడం, దారి తప్పిపోయిన బాటసారికి మార్గదర్శకం చేయడం వగైరా. ఇలాంటి వాటిని ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు, అసలు దేవుడే లేడని చెప్పే అవిశ్వాసులు కూడా వీటిని మెచ్చుకుంటారు.

ఇక్కడ ధార్మికంగా దీని అసలు ఉద్దేశం, అర్థం ఏమిటంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సందేశం దేనిని ఉద్దేసిస్తున్నదో, దేనిని సూచిస్తున్నదో అదే దీని ఉద్దేశం.

ఆ వాక్కులలో అత్యుత్తమమైనవి: ' అల్లా తప్ప వేరే ఆరాధ్య దైవం లేదని మరియు మహనీయ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు అల్లా యొక్క ప్రవక్త అని విశ్వసిస్తున్నానని సాక్షామివ్వడం(షహాదతైన్)', అల్లా యొక్క పవిత్రతను కొనియాడడం(తస్బీహ్), అల్లాను ఔన్నత్యాన్ని కొనియాడడం(తక్బీర్).

ఇక్కడ క్రియ(అమల్) అంటే దీని పరిధి కేవలం సాధారణంగా జనాలలో ఉండే నైతిక కార్యాల వరకే పరిమితమై లేదు. ఉదాహరణకు : తల్లిదండ్రుల పట్ల మంచి నడవడిక కలిగి ఉండడం, దారిలో హానికర వస్తువు ఏమైనా పడుంటే తొలగించడం, బీదవాడికి అన్నం పెట్టడం, బాధితుడికి సాయమందించడం, అతిధులను గౌరవించడం వగైరా.

మనస్సులో సృష్టికర్త పై విశ్వాసం లేకున్నా కూడా మనస్సులు సహజంగా ఇలాంటి పనులను ఇష్టపడతాయి మరియు ప్రేమిస్తాయి.

అయితే ధార్మికంగా ఇక్కడ అసలు ఉద్దేశం ఏమిటంటే: మహనీయ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు చెప్పినట్టు నమాజు చేయడం, విధి దానం(జకాతు) ఇవ్వడం, ఉపవాసముండడం, హజ్ చేయడం వగైరా.

దైవ గ్రంధాలన్నిటిలోనూ సాధారణ నైతికాంశాలు బోధించబడి ఉన్నాయి. ఉదాహరణకు: మంచి కార్యాల పట్ల ప్రేమ కలిగి ఉండడం, సత్యం పలకడం, తల్లిదండ్రుల పట్ల మంచి నడవడిక కలిగి ఉండడం, బీదలకు అన్నం పెట్టడం, మార్గం నుండి హానికర వస్తువులను తొలగించడం వగైరా.

ఈ సద్కార్యాలన్నీ ఎంత ఎక్కువగా దైవ సంతుష్ఠత కోసం చేస్తే అంతగా విశ్వాసం కూడా పెరుగుతుంది, అయితే ఇవన్నీ లేకపోతే విశ్వాసం ఉండదు అని అర్థం కాదు, ఎవరైనా ఎక్కువ సద్గుణాలు చేస్తుంటే అతని సహజ నైజం దాని అసలు

స్థితిలో ఉందని అర్థం, అతడు పుట్టినప్పుడు ఏ సహజ స్థితిలో ఉన్నాడో అదే స్థితిలో అతని వ్యక్తిత్వం ఉందని అర్థం, ఇటువంటి సహజమైన నైజాన్ని కలిగి ఉన్నవారు ధర్మాన్ని స్వీకరించడంలో అతి దగ్గరగా ఉన్నారని అర్థం.

﴿فِطْرَتَ ٱللَّهِ ٱلَّتِى فَطَرَ ٱلنَّاسَ عَلَيْهَا﴾ [الروم: ٣٠]

అల్లాహ్ మానవులను ఏ స్వభావంతో పుట్టించాడో, ఆ స్వభావం పైననే వారు ఉంటారు.

**ఈమాన్(విశ్వాసం):** అనేది పెరుగుతూ తరుగుతూ ఉంటుంది, దైవ విధేయతతో అది పెరుగుతుంటుంది అలాగే చెడు కార్యాలతో తరుగుతూ ఉంటుంది, అవిశ్వాసం(ధర్మ తిరస్కరణ) మరియు (ధర్మం) పట్ల అనుమానం వలన అది కనుమరుగవుతుంది.

﴿إِنَّمَا ٱلْمُؤْمِنُونَ ٱلَّذِينَ إِذَا ذُكِرَ ٱللَّهُ وَجِلَتْ قُلُوبُهُمْ وَإِذَا تُلِيَتْ عَلَيْهِمْ ءَايَٰتُهُۥ زَادَتْهُمْ إِيمَٰنًا﴾
[الأنفال: ٢]

నిశ్చయంగా, విశ్వాసులైన వారి హృదయాలు అల్లాహ్ ప్రస్తావన వచ్చినపుడు భయంతో వణుకుతాయి మరియు వారి ముందు ఆయన సూచనలు (ఖుర్ఆన్) పఠింపబడినప్పుడు వారి విశ్వాసం మరింత అధికమే అవుతుంది. (అన్'ఫాల్ -2)

﴿وَيَزْدَادَ ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِيمَٰنًا﴾ [المدثر: ٣١]

విశ్వాసుల విశ్వాసాన్ని అధికం చేయటానికి (ముద్దస్సిర్ -31)

﴿هُوَ ٱلَّذِىٓ أَنزَلَ ٱلسَّكِينَةَ فِى قُلُوبِ ٱلْمُؤْمِنِينَ لِيَزْدَادُوٓا۟ إِيمَٰنًا مَّعَ إِيمَٰنِهِمْ﴾ [الفتح: ٤]

ఆయనే విశ్వాసుల హృదయాలలో శాంతిని అవతరింపజేశాడు -వారి విశ్వాసంలో మరింత విశ్వాసాన్ని అధికం చేశాడు. (అల్'ఫత్'హ్)

విశ్వాసం ఎలా నిరూపితమవుతుంది?

విశ్వాసంలో మూడు విషయాలు కీలకం

- మనో వాక్కును విశ్వసించడం.
- ప్రవక్తతత్వాన్ని అనగా రిసాలత్'ను సత్యమని నమ్మడం
- మనో క్రియను విశ్వసించడం. అనగా సృష్టికర్త అయిన అల్లా మరియు ఆయన ప్రవక్త పట్ల ప్రేమ కలిగి ఉండాలి మరియు అల్లా ఆయన ప్రవక్త దేనినైతే ఇష్టపడతారో దానిని ఇష్టపడాలి.

అలాగే వాక్కును, క్రియను విశ్వసించాలి: అనగా విశ్వాసాన్ని మనస్సుతో అంగీకరించి నోటితో సాక్ష్యం పలకాలి, నోటితో సాక్ష్యం పలికే అనుకూల పరిస్థితులు ఉన్నా కూడా పలకని వ్యక్తి విశ్వాసి కాజాలడు.

మనస్సుతో విశ్వసించి, నోటితో పలికి ఆ తరువాత ధర్మం పై అమలు చేయగలిగే శక్తి ఉన్నా కూడా దానిపై అమలు చేయకపోతే ఆ వ్యక్తి విశ్వాసి కాజాలడు. .

నోటితో ఉచ్చరించాలనుకున్నా (పలుకారణాల వల్ల) అలా చేయలేకుంటే వారి గురించి అల్లా ఇలా సెలవిచ్చాడు.

﴿لَا يُكَلِّفُ ٱللَّهُ نَفْسًا إِلَّا وُسْعَهَا﴾ [البقرة: ٢٨٦]

"అల్లాహ్, ఏ ప్రాణిపైననూ దాని శక్తికి మించిన భారం వేయడు.

﴿لَا يُكَلِّفُ ٱللَّهُ نَفْسًا إِلَّا مَآ ءَاتَىٰهَا﴾ [الطلاق: ٧]

అల్లాహ్ ఏ వ్యక్తిపై కూడా అతనికి ప్రసాదించిన దాని కంటే మించిన భారం వేయడు.

వాక్కు, క్రియ మరియు నమ్మకాన్ని కలిపి విశ్వాసం అంటారు. ఒక ముస్లిము తన మాట, క్రియ లేదా నమ్మకం ద్వారా విశ్వాసాన్ని భంగం కలిగించే పనికి పాల్పడితే అతని పూర్తి విశ్వాసం భంగమయినట్లే.

ఈమాన్ అనేది మూడు రెకాతుల మగ్రిబ్ నమాజు వంటిది, నమాజు చదివే వాడు ఈ మూడు రెకాతులలో ఏ ఒక్క రెకాతును భంగపరచుకున్నా అతడి మూడు రేకాతులూ అనగా పూర్తి నమాజు భంగమైనట్టే, ఒక రెకాతును భంగపరచి మిగితా రెండు రేకాతులూ సక్రమంగా చదివినా ఎటువంటి ప్రయోజనం ఉండదు.

దిగువ వివరించిన ఈ విషయాలు "సద్కార్యాలతో ఈమాను పెరుగుతుంది మరియు చెడు కార్యాలతో (వాటి తీవ్రతను బట్టి) ఈమాను తరుగుతుంది " అనేదానికి విరుద్ధం కాదు. (ఇందులో ఈమాను పెరగడం, తరగడం జరుగుతుంది తప్పిస్తే అసలు ఈమానే లేకుండా పోవడం జరుగదు)

ఒక రెకాతును భంగం కలిగించే అంశం మొత్తం నమాజును భంగం కలిగిస్తుంది అనే ఈ విషయం "నమాజును మరింత ఏకాగ్రతతో, మంచి పారాయనంతో జాగ్రత్తగా చదివితే దాని పుణ్య స్థాయి పెరుగుతుంది మరియు నమాజును అంతరాయం కలిగించే విషయాలు( హదీసులో ప్రస్తావించబడిన) అనగా నమాజులో పైన లేదా ఆకాశం వైపు చూడడం, సాష్టాంగంలో చేతులను శునకం వలే పెట్టడం వంటివి చేస్తే దాని పుణ్య స్థాయి తగ్గుతుంది" అనేదానికి విరుద్ధం కాదు. (వీటి వల్ల నమాజుకు అంతరాయం కలుగుతుంది తప్పిస్తే నమాజు మాత్రం భంగం కాదు).

దైవశాసనాలను చేసిన అల్లా ఏ విషయాలైతే విశ్వాసాన్ని భంగం కలిగిస్తాయి అని చెప్పాడో అవి మాత్రమే విశ్వాసాన్ని భంగం కలిగిస్తాయి. ఏ విషయాలు నమాజును రద్దు చేస్తాయని అతను తెలిపాడో ఆ విషయాలే నమాజును రద్దు చేస్తాయి. ఈ ఆదేశాలన్నీ ఆయన ద్వారా చేయబడినవి.

# ఆరవ విభాగం

**అల్లాకు విశేషమైన గుణాలు, శుభ నామాలు ఉన్నాయి.** అల్లా తన గురించి ఏదైతే తెలియజేశాడో అదే మనకు తెలుసు, వెటినైతే ఆయన తెలుపలేదో వాటి గురించి మనకు తెలియదు. ఖురాన్ మరియు హదీస్'లో అల్లా తన గురించి ఏదైతే నిరూపించాడో అదే మేము నిరూపిస్తాము, ఏవైతే తన గురించి నిరాకరించాడో అదే మేము నిరాకరిస్తాము. ఆయన విషయంలో ఎటువంటి లోపభూరితమైన విషయాలను ఆపాదించము, ఆయన గురించిన ఔన్నత్యాలను, విశేషాలను వివరిస్తాము.

సృష్టికర్త అయిన అల్లా ఎలా ఉన్నాడో మనకు తెలియదు, ఆయన ఆకృతి, ఆకారం గురించి మేము వర్ణించము, ఆయనకు తగ్గట్టుగ్గా ఎలా ఉండాలో ఆయన అలా ఉన్నాడు.

అల్లా తన విషయంలో నిరాకరించిన దోషాన్ని, లోపాన్ని ఎవరైనా అతనికి ఆపాదిస్తే మేము దానిని ఖండిస్తాము, వ్యతిరేకిస్తాము. అల్లా తనకు భార్యా, బిడ్డలు ఉండరని చెప్పాడు, ఎవరైనా అల్లాకు భార్యా బిడ్డలు ఉంటారనే లోపాన్ని ఆయనకు ఆపాదిస్తే అలా కాదని నిరూపిస్తాము. అల్లా తన గ్రంధంలో ఇలా సెలవిస్తున్నాడు :

﴿ بَدِيعُ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضِۖ أَنَّىٰ يَكُونُ لَهُۥ وَلَدٞ وَلَمۡ تَكُن لَّهُۥ صَٰحِبَةٞۖ وَخَلَقَ كُلَّ شَيۡءٖۖ وَهُوَ بِكُلِّ شَيۡءٍ عَلِيمٞ ﴾ [الأنعام: ١٠١]

నిశ్చయంగా, ఆయనకు జీవన సహవాసియే (భార్యయే) లేనప్పుడు ఆయనకు కొడుకు ఎలా ఉండగలడు?

﴿لَمۡ يَلِدۡ وَلَمۡ يُولَدۡ ﴾ [الإخلاص: ٣]

ఆయనకు సంతానం లేదు (బిడ్డలను కనడు) మరియు ఆయన కూడా ఎవరి సంతానమూ (ఎవరికీ జన్మించిన వాడునూ) కాడు.

అల్లా పిసినారి గుణం కలిగి ఉన్నాడు అని యూదులు అన్నప్పుడు దానిని అల్లా ఇలా ఖండించాడు.

﴿وَقَالَتِ ٱلۡيَهُودُ يَدُ ٱللَّهِ مَغۡلُولَةٌۚ غُلَّتۡ أَيۡدِيهِمۡ وَلُعِنُواْ بِمَا قَالُواْۘ بَلۡ يَدَاهُ مَبۡسُوطَتَانِ ﴾ [المائدة: ٦٤]

"మరియు యూదులు: అల్లాహ్ చేతులకు సంకెళ్ళు పడి ఉన్నాయి." అని అంటారు. వారి చేతులకే సంకెళ్ళు వేయబడుగాక! మరియు వారు పలికిన దానికి వారు శపింపబడుగాక! వాస్తవానికి ఆయన (అల్లాహ్) రెండు చేతులు విస్తరింపబడి ఉన్నాయి".

**వహీ (దైవవాణి) ప్రకారమే మేము నడుచుకుంటాము,** ఉదాహరణకు అల్లా యొక్క గుణగణాలు, శుభనామాల ద్వారా మాత్రమే ఆయాన యదార్థాన్ని నిరూపిస్తాము, అలాగే ఆయన గురించిన చిహ్నాలను గ్రహిస్తాము, తెలియని దాని గురించి ఒక్క అడుగు కూడా ముందుకు వేయము, ఎందుకంటే అల్లా యొక్క ఉనికిని ఉదాహరణతో పోల్చలేము, ప్రపంచంలో ప్రతి ఉనికిని ఉదాహరణల ద్వారా వివరించగలము కానీ అల్లా విషయంలో మాత్రం ఉదాహరణతో మాట్లాడలేము ఎందుకంటే ఆయన విషయంలో ఉదాహరణ కూడా ఉండదు కాబట్టి.

అల్లా తన దివ్యగ్రంధంలో ఇలా సెలవిస్తున్నాడు.

﴿لَيۡسَ كَمِثۡلِهِۦ شَيۡءٞۖ وَهُوَ ٱلسَّمِيعُ ٱلۡبَصِيرُ﴾ [الشورى: ١١]

ఆయనకు పోలింది ఏదీ లేదు. మరియు ఆయన సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు

అల్లా యొక్క గుణగనాలను ఇతర వేటితోనూ పోల్చడం సమ్మతమైనది కాదు, ఎందుకంటే ఏదైనా పోల్చాలంటే ఆ పోలికకు అలాంటి మరో వస్తువు పాక్షికంగానో, సంపూర్ణంగానో ఉండాలి. అసలు అలాంటి మరో ఉనికే లేనప్పుడు పోలిక అనేది కూడా జరగదు. అల్లా ఒక్కడే, అతని పోలికకు దగ్గరగా కూడా ఏదీరాదు మరియు ఉండదు.

అల్లా ఎటువంటి అక్కర(అవసరం) లేనివాడు, అతను ఒకరి ద్వారా పుట్టలేదు మరియు అతని ద్వారా ఏదీ పుట్టలేదు, అతనిలాగా మరేదీ లేదు.

బుద్ధి అనేది అల్లా సృష్టించిన ఒక సాధనం, అది ఏదైతే వింటుందో మరియు చూస్తుందో దానిని ఇతరవాటితో పోల్చుకుంటుంది, ఇది వరకెప్పుడూ ఎరుగని అల్లా నుంచి వచ్చిన సందేశాన్ని అది విన్నప్పుడు అది తన దగ్గర ఉన్న అలాంటి సమాచారంతో పోల్చుకుంటుంది మరియు ఇది వరకి చూసిఉన్న వాటితో పోల్చుకుని రూపాన్ని ఊహించుకుంటుంది. అల్లా ఎలా ఉంటాడో దాని సమీప ఉదాహరణ కూడా బుద్ధికి తెలీదు.

అల్లాతో సరిపోలని ఊహలు మనసులో ఏవైతే ఉన్నాయో వాటితో అల్లాతో పోల్చడానికి ప్రయత్నించకూడదు, ఈ తప్పుడు పోలిక అల్లా యొక్క నామాన్ని,

గుణాన్ని అర్ధరహితంగా మారుస్తుంది, ఇది ఒక యదార్ధాన్ని, సత్యాన్ని అబద్ధంగా చూపిస్తుంది. దీనికి పరిష్కారం ఏమిటంటే మనలో ఉన్న తప్పుడు ఊహాలను మనం తిరస్కరించి అల్లా స్వయంగా ఏదైతే తన నామాలను, గుణాలను తెలియజేసి ఉన్నాడో వాటిని అలాగే యదాతధంగా విశ్వసించాలి, నిరూపించాలి.

﴿ يَعۡلَمُ مَا بَيۡنَ أَيۡدِيهِمۡ وَمَا خَلۡفَهُمۡ وَلَا يُحِيطُونَ بِهِۦ عِلۡمٗا ﴾ [طه: ١١٠]

(ఎందుకంటే!) ఆయనకు వారికి ప్రత్యక్షంగా నున్నది మరియు పరోక్షంగా నున్నది అంతా తెలుసు, కాని వారు తమ జ్ఞానంతో ఆయనను గ్రహించజాలరు.

﴿ لَّا تُدۡرِكُهُ ٱلۡأَبۡصَٰرُ وَهُوَ يُدۡرِكُ ٱلۡأَبۡصَٰرَۖ وَهُوَ ٱللَّطِيفُ ٱلۡخَبِيرُ ﴾ [الأنعام: ١٠٣]

ఏ చూపులు కూడా ఆయనను అందుకోలేవు, కాని ఆయన (అన్ని) చూపులను పరివేష్టించి ఉన్నాడు మరియు ఆయన సూక్ష్మగ్రాహి, సర్వం తెలిసినవాడు.

అల్లా ఆకాశంలో అర్ష్'పై ఆసీనుడై ఉన్నాడు.

﴿هُوَ ٱلۡأَوَّلُ وَٱلۡأٓخِرُ وَٱلظَّٰهِرُ وَٱلۡبَاطِنُۖ وَهُوَ بِكُلِّ شَيۡءٍ عَلِيمٌ ۝٣ هُوَ ٱلَّذِي خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلۡأَرۡضَ فِي سِتَّةِ أَيَّامٖ ثُمَّ ٱسۡتَوَىٰ عَلَى ٱلۡعَرۡشِۚ يَعۡلَمُ مَا يَلِجُ فِي ٱلۡأَرۡضِ وَمَا يَخۡرُجُ مِنۡهَا وَمَا يَنزِلُ مِنَ ٱلسَّمَآءِ وَمَا يَعۡرُجُ فِيهَاۖ وَهُوَ مَعَكُمۡ أَيۡنَ مَا كُنتُمۡۚ وَٱللَّهُ بِمَا تَعۡمَلُونَ بَصِيرٞ ﴾ [الحديد: ٣ - ٤]

ఆయనే ప్రథమం మరియు ఆయనే అంతం మరియు ఆయనే ప్రత్యక్షుడు మరియు ఆయనే పరోక్షుడు మరియు ఆయనే ప్రతిదాని గురించి జ్ఞానం గలవాడు.

ఆయనే ఆకాశాలను మరియు భూమిని ఆరు దినములలో (అయ్యామ్'లలో) సృష్టించినవాడు, తరువాత ఆయన సింహాసనాన్ని (అర్ష్'ను)అధిష్టించాడు. భూమిలోకి పోయేది మరియు దాని నుండి బయటికి వచ్చేది మరియు ఆకాశం నుండి దిగేది మరియు దానిలోకి ఎక్కేది అంతా ఆయనకు తెలుసు. మరియు మీరెక్కడున్నా ఆయన మీతో పాటు ఉంటాడు మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

ఈ వాక్యంలో అల్లా 'ఇస్తివా' (ఆసీనుడవడాన్ని) మరియు అన్ని విషయాల గురించి జ్ఞానం కలిగి ఉండడాన్ని తెలిపాడు, అలాగే అతడు తన దాసులకు తోడుగా ఉంటాడని తెలియజేశాడు. వారికి తోడుగా ఉన్నాడంటే దాని అర్థం: తన జ్ఞానమూ, ఆలకించడమూ మరియు చూడడం ద్వారా తోడుగా ఉన్నాడని అర్థం. దీని గురించి అల్లా ఇలా సెలవిచ్చాడు.

﴿ وَهُوَ مَعَكُمۡ أَيۡنَ مَا كُنتُمۡۚ وَٱللَّهُ بِمَا تَعۡمَلُونَ بَصِيرٞ ﴾ [الحديد: ٤]

మరియు మీరెక్కడున్నా ఆయన మీతో పాటు ఉంటాడు

సహాయం, మద్దతు, మధ్యవర్తిత్వం ద్వారా అతడు తన మిత్రుల(నిజమైన దాసుల)కు తోడుగా ఉంటాడు. మూసా మరియు హారూన్ అలైహిస్సలామ్ వారి విషయంలో అల్లా ఇలాగే సెలవిస్తున్నాడు.

﴿ قَالَ لَا تَخَافَآ إِنَّنِي مَعَكُمَآ أَسۡمَعُ وَأَرَىٰ ﴾ [طه: ٤٦]

"మీరిద్దరు భయపడకండి, నిశ్చయంగా, మీరిద్దరితో పాటు నేనూ ఉన్నాను. నేను సర్వం వింటూ ఉంటాను మరియు చూస్తూ ఉంటాను".

ప్రతిదానిలో అల్లా యొక్క ఇచ్ఛ, తలంపు ఖచ్చితంగా ఉంటుంది, అల్లా ఇచ్ఛ లేకుండా ఏదీ జరగదు, ఆయన తలచినదే జరుగుతుంది, ఆయన తలచనిదేదీ జరుగదు, తన గురించి అల్లా ఏదైతే నిరూపించి ఉన్నాడో అదే మేము నిరూపిస్తాము, దానికి మించి మనకిష్టమొచ్చినట్టుగా అర్థాలు తీయము.

బుద్ధికి, హేతువుకు అర్థమయ్యే వాటిని మాత్రమే నమ్మేవారు అసంభవమైనవాటి గురించి తమకిష్టమొచ్చినట్లుగా అర్థాలు తీస్తుంటారు అలాగే రెండు విరుద్ధమైన వాటిని కలిపేసి ఒకటిగా చూపించడానికి ప్రయత్నిస్తుంటారు.

﴿قَالَ كَذَٰلِكَ ٱللَّهُ يَفۡعَلُ مَا يَشَآءُ ﴾ [آل عمران: ٤٠]

"ఆయన అన్నాడు: అలాగే జరుగుతుంది. అల్లాహ్ తాను కోరింది చేస్తాడు."

﴿وَلَٰكِنَّ ٱللَّهَ يَفۡعَلُ مَا يُرِيدُ ﴾ [البقرة: ٢٥٣]

కాని అల్లాహ్ తాను కోరిందే చేస్తాడు.

﴿ذُو ٱلۡعَرۡشِ ٱلۡمَجِيدُ ١٥ فَعَّالٞ لِّمَا يُرِيدُ﴾ [البروج: ١٥ - ١٦]

సింహాసనాన్ని (అర్ష్'ను) అధిష్టించిన వాడు, మహత్త్వపూర్ణుడు.

తాను తలచింది చేయగలవాడు.

అల్లా గురించి వహీ ద్వారా అవతరించిన వాక్యం ద్వారా మాత్రమే మేము నిరూపిస్తాము, దానికి మించి ఒక్క అడుగు కూడా ముందుకు వేయము, బుద్ధి దానిని వ్యతిరేకించినా దానిని అంగీకరించము.

వహీ యొక్క భాగాలైన ఖురాను మరియు హదీసులో ఆయన గురించి ఏ విధంగానైతే నిరూపించబడి ఉందో అలాగే మేమూ నిరూపిస్తాము, నిరూపింప బడని వాటిని మేమూ నిరూపించము. దుఖము, ఆకలి, ఏడుపు వంటి లక్షణాలు వంటి బలహీనతల గురించి ఖురాను హదీసులో ప్రస్తావన లేదు, అయినా వాటిని ఆపాదించము.

# ఏడవ విభాగం

ఖురాను అల్లా యొక్క వాక్కు, యదార్థంగా ఇవి అల్లా మాట్లాడిన మాటలు, "భావం అల్లాదే కానీ మాటలు అల్లావి కావు అని చెప్పకూడదు". ఆయన తలచినప్పుడు మాట్లాడాడు అని చెప్పాలి.

అల్లా తన దివ్య గ్రంథంలో ఇలా సెలవిస్తున్నాడు :

﴿وَكَلَّمَ ٱللَّهُ مُوسَىٰ تَكۡلِيمٗا﴾ [النساء: ١٦٤]

మరియు అల్లాహ్ మూసాతో నేరుగా మాట్లాడాడు.

మరో చోట అల్లా ఇలా సెలవిచ్చాడు

﴿وَلَمَّا جَآءَ مُوسَىٰ لِمِيقَٰتِنَا وَكَلَّمَهُۥ رَبُّهُۥ﴾ [الأعراف: ١٤٣]

మరియు మూసా మేము నిర్ణయించిన సమయానికి (మా నిర్ణీత చోటుకు) వచ్చినపుడు, అతని ప్రభువు అతనితో మాట్లాడాడు.

﴿وَٱللَّهُ يَقُولُ ٱلۡحَقَّ﴾ [الأحزاب: ٤]

మరియు అల్లాహ్ సత్యం పలుకుతాడు

అల్లా యొక్క వాక్కు ను మానవ మనస్సులు గుర్తుంచుకోగలవు.

﴿بَلۡ هُوَ ءَايَٰتُۢ بَيِّنَٰتٞ فِي صُدُورِ ٱلَّذِينَ أُوتُواْ ٱلۡعِلۡمَ﴾ [العنكبوت: ٤٩]

వాస్తవానికి ఇవి, స్పష్టమైన సూచనలు (ఆయాత్), జ్ఞానమివ్వబడిన వారి హృదయాలలో (భద్రంగా) ఉంచ బడ్డాయి.

అల్లా యొక్క ఈ వాక్కును చెవులు వినగలవు

﴿وَإِنۡ أَحَدٞ مِّنَ ٱلۡمُشۡرِكِينَ ٱسۡتَجَارَكَ فَأَجِرۡهُ حَتَّىٰ يَسۡمَعَ كَلَٰمَ ٱللَّهِ﴾ [التوبة: ٦]

"మరియు బహుదైవారాధకులలో (ముష్రికీన్'లలో) ఎవడైనా నీ శరణు కోరితే, అతడు అల్లాహ్ గ్రంథాన్ని (ఖుర్ఆన్'ను) వినటానికి అతనికి శరణు ఇవ్వు".

ఆ దైవ వాక్కులను  ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం (స) వారు అందించడం

వల్ల అది దైవ వాక్కు కాకుండా పోదు, మరియు ఈ దైవ వాక్కు పంక్తులలో వ్రాయబడుతుంది.

﴿وَكِتَٰبٍ مَّسۡطُورٖ ۝٢ فِي رَقّٖ مَّنشُورٖ﴾ [الطور:٢ – ٣]

వ్రాయబడిన గ్రంథం సాక్షిగా! విప్పబడిన చర్మపత్రం మీద.

అల్లా తనదగ్గరున్న లోహ మహ్'ఫూజ్ లో దానిని భద్రపరచి ఉన్నాడు.

﴿بَلۡ هُوَ قُرۡءَانٞ مَّجِيدٞ ۝٢١ فِي لَوۡحٖ مَّحۡفُوظِۭ﴾ [البروج: ٢١ – ٢٢]

వాస్తవానికి, ఇది ఒక దివ్యమైన ఖుర్ఆన్  సురక్షితమైన ఫలకం (లౌహె మహ్ ఫూజ్) లో (వ్రాయబడి) ఉన్నది.

﴿وَإِنَّهُۥ فِيٓ أُمِّ ٱلۡكِتَٰبِ لَدَيۡنَا لَعَلِيٌّ حَكِيمٌ﴾ [الزخرف: ٤]

మరియు నిశ్చయంగా, ఇది మా వద్ద నున్న మాతృ గ్రంథంలోనిదే! అది మహోన్నతమైనది, వివేకంతో నిండి ఉన్నది.

సృష్టిలో భాగమైన కాగితము మరియు సిరా ద్వారా వ్రాయబడినంత మాత్రానా అది దైవ వాక్కు కాకుండా పోదు.

﴿وَلَوۡ نَزَّلۡنَا عَلَيۡكَ كِتَٰبٗا فِي قِرۡطَاسٖ﴾ [الأنعام: ٧]

"మరియు (ఓ ప్రవక్తా!) ఒకవేళ మేము చర్మపత్రం పైన వ్రాయబడిన గ్రంథాన్ని నీపై అవతరింప జేసినా".

అల్లా యొక్క వాక్కు వేరు మరియు ఈ సిరా, కాగితాలు వేరు అని  వాఖ్యంతో తెలుస్తోంది.

సృష్టింపబడిన కలములు మరియు సిరా ద్వారా వ్రాయబడినా కూడా ఇది దైవ వాక్కేనని మనకు ఈ ఆయతు ద్వారా నిరూపితమవుతుంది.

﴿وَلَوۡ أَنَّمَا فِي ٱلۡأَرۡضِ مِن شَجَرَةٍ أَقۡلَٰمٞ وَٱلۡبَحۡرُ يَمُدُّهُۥ مِنۢ بَعۡدِهِۦ سَبۡعَةُ أَبۡحُرٖ مَّا نَفِدَتۡ كَلِمَٰتُ ٱللَّهِ﴾ [لقمان: ٢٧]

ఒకవేళ వాస్తవానికి, భూమిలో ఉన్న వృక్షాలన్నీ కలములై ఈ సముద్రం మరియు దానితో పాటు అటువంటి ఏడు సముద్రాల (నీళ్ళంతా) సిరాగా ఉన్నా, అల్లాహ్ మాటలు (సూచనలు వ్రాయటానికి) పూర్తి కావు.

﴿قُل لَّوۡ كَانَ ٱلۡبَحۡرُ مِدَادٗا لِّكَلِمَٰتِ رَبِّي لَنَفِدَ ٱلۡبَحۡرُ قَبۡلَ أَن تَنفَدَ كَلِمَٰتُ رَبِّي وَلَوۡ جِئۡنَا بِمِثۡلِهِۦ مَدَدٗا﴾

[الأعراف: ٤٣]

వారితో అను: "నా ప్రభువు మాటలను వ్రాయటానికి, సముద్రమంతా సిరాగా మారి పోయినా - నా ప్రభువు మాటలు పూర్తికాక ముందే - దానికి తోడుగా దాని వంటి మరొక సముద్రాన్ని తెచ్చినా, అది కూడా తరిగి పోతుంది."

కలములు వ్రాసినది మరియు వ్రాయనిది అంతా దైవవాఖ్యమే.

అల్లా యొక్క వాక్కు సృష్టి కాదు, అది అల్లా యొక్క ఒక గుణం(సిఫత్), ఎవరైనా ఈ దైవవాక్కును సృష్టి అని చెబితే అది చాలా పెద్ద తప్పు మరియు అవిశ్వాసము (కుఫ్ర్) తో సమానము. అల్లా యొక్క ఈ వాక్కు అతని గుణగనాలలో ఒక గుణం. అల్లా యొక్క సృష్టి వేరు మరియు అతని వాక్కు వేరు.

﴿إِنَّ رَبَّكُمُ ٱللَّهُ ٱلَّذِى خَلَقَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ فِى سِتَّةِ أَيَّامٍ ثُمَّ ٱسْتَوَىٰ عَلَى ٱلْعَرْشِ يُغْشِى ٱلَّيْلَ ٱلنَّهَارَ يَطْلُبُهُۥ حَثِيثًا وَٱلشَّمْسَ وَٱلْقَمَرَ وَٱلنُّجُومَ مُسَخَّرَٰتٍۭ بِأَمْرِهِۦٓ ۗ أَلَا لَهُ ٱلْخَلْقُ وَٱلْأَمْرُ ۗ تَبَارَكَ ٱللَّهُ رَبُّ ٱلْعَٰلَمِينَ﴾ [الأعراف: ٥٤]

నిశ్చయంగా, మీ ప్రభువైన అల్లాహ్ యే ఆకాశాలను మరియు భూమిని ఆరు దినములలో (అయ్యామ్ లలో) సృష్టించాడు. ఆ పిదప తన సింహాసనాన్ని (అర్ష్'ను) అధిష్ఠించాడు. ఆయన రాత్రిని పగటి వెంట ఎడతెగకుండా అనుసరింపజేసి, దానిపై (పగటిపై) కప్పుతూ ఉంటాడు. మరియు సూర్యచంద్ర, నక్షత్రాలు ఆయన ఆజ్ఞకు కట్టుబడి ఉన్నాయి. నిశ్చయంగా, సర్వసృష్టి ఆయనదే! మరియు ఆజ్ఞ నడిచేది ఆయనదే. అల్లాహ్ ఎంతో శుభదాయకుడు, సర్వ లోకాలకు పోషకుడు!

అల్లా యొక్క 'సృష్టి' వేరు మరియు 'ఆజ్ఞ' వేరు.

సూర్య చంద్రులు, బూమాకాశాలు, నక్షత్రాలు తదితరమన్నీ అల్లా యొక్క సృష్టిలో భాగము. అల్లా యొక్క ఆజ్ఞ ఈ సృష్టిలో భాగం కాదు. అల్లా యొక్క ఆజ్ఞ అంటే అతని వాక్కు. అల్లా తన ఈ వాక్కు ద్వారానే సమస్త సృష్టిరాసులను సృజించాడు. అల్లా వాక్కు ద్వారానే ఈ సృష్టి ఆవిర్భవించింది.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిస్తున్నాడు.

﴿مُسَخَّرَٰتٍۭ بِأَمْرِهِۦٓ﴾

(ఆజ్ఞాకు కట్టుబడి ఉన్నాయి)

ఖురాను చదివేవారి కంఠము, నాలుక, పెదాలు, గాలి, తదితర వాటి కదలికల ద్వారా స్వరం వినిపిస్తున్నా కూడా అది దైవ వాక్కే.

﴿وَقَدْ كَانَ فَرِيقٌ مِّنْهُمْ يَسْمَعُونَ كَلَٰمَ ٱللَّهِ﴾ [البقرة: ٧٥]

మరియు వాస్తవానికి వారిలో ఒక వర్గం వారు (ధర్మవేత్తలు) అల్లాహ్ ప్రవచనం (తౌరాత్) ను వింటున్నారు.

స్వరము పఠకుడిదే కానీ వాక్కు దైవానిది.

# ఎనిమిదవ విభాగం

షరీయత్ యొక్క యదార్థాలను ఖురాను, హదీసు మరియు బుద్ధి యొక్క సమ్మిళితంతో  గ్రహించడం జరుగుతుంది. బుద్ధిబలం లేని చోట వహీ (ఖురాను, హదీసు) లాభించదు అలాగే వహీ (ఖురాను, హదీసు) లేకుండా కేవలం బుద్ధిబలం ఎటువంటి ప్రయోజనం చేకూర్చదు. ఈ ఇరువురిలో ఏ ఒక్కటీ లేకున్నా షరీయత్ జ్ఞానం పరిపూర్ణమవ్వదు.

వహీ మరియు బుద్ధి ఈ రెండూ పరస్పరం విరుద్ధంగా కనిపించినప్పుడు వహీకే ప్రాధాన్యత ఇచ్చి బుద్ధిని పక్కన పెట్టడం జరుగుతుంది. ఎందుకంటే ఖురాను మరియు హదీసు యొక్క జ్ఞానం సర్వసృష్టికర్త అయిన అల్లా యొక్క జ్ఞానము కానీ మనిషికి తన బుద్ధిద్వారా లభించే జ్ఞానము పరిధులు కలది మరియు అల్పమైనది.

బుద్ధి అనేది నేత్రం వంటిది మరియు దైవజ్ఞానం కాంతి వంటిది. ఒక వ్యక్తి నేత్రాలు కలిగిఉన్నా కాంతిలేనిదే అతని నేత్రాలు కటిక చీకటిలో చూడలేవు అలాగే వహీ (దైవవాణి) లేనిదే ఒక బుద్ధిమంతుడికి అతనికి బుద్ధి ప్రయోజనం చేకూర్చజాలదు, కాంతిని బట్టే కళ్ళు చూడగలవు అలాగే వహీను బట్టే బుద్ధి ప్రయోజనం చేకూర్చగలదు.

మిట్ట మధ్యాహ్నపు  వెలుగులో కళ్ళు ఎంత స్పష్టంగా చూడగలుగుతాయో, ఈ రెండిటి కలయికతో స్పష్టత ఏ విధంగానైతే ఉంటుందో అలాగే దైవజ్ఞానం(ఖురాన్ మరియు హదీస్) మరియు బుద్ధి ఈ రెండూ పరిపూర్ణంగా ఉంటేనే పరిపూర్ణ దార్శనికత మరియు మార్గదర్శకత్వం లభిస్తుంది.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿أَوَمَن كَانَ مَيۡتٗا فَأَحۡيَيۡنَٰهُ وَجَعَلۡنَا لَهُۥ نُورٗا يَمۡشِي بِهِۦ فِي ٱلنَّاسِ كَمَن مَّثَلُهُۥ فِي ٱلظُّلُمَٰتِ﴾ [الأنعام: ١٢٢]

మరియు ఏమీ?  ఒక మరణించిన వ్యక్తిని (అవిశ్వాసిని), మేము సజీవునిగా (విశ్వాసిగా) చేసి జ్యోతిని ప్రసాదించగా! దానితో ప్రజల మధ్య సంచరిస్తున్నవాడూ మరియు అంధకారంలో (అవిశ్వాసంలో) చిక్కుకొని వాటి నుండి బయటకు రాజాలనివాడూ ఇద్దరూ సమానులా?

తమకున్న ప్రత్యేకమైన తెలివి, జ్ఞానముతో జంతువులు, పక్షులు మరియు ఇతర జీవులు ప్రయోజనం పొందుతాయి, ఇవి తమ ప్రయాణాలు ఎలా చేయాలో, సమయాలను, ప్రాంతాలను ఎలా గుర్తించాలో, తమ గూళ్లను ఎలా అల్లుకోవాలో, శత్రువులను ఎలా పసిగట్టాలో తదితర విషయాలను తమ ప్రత్యేక జ్ఞానంతో గ్రహిస్తాయి.

మనిషి కూడా తన బుద్ధి, జ్ఞానాల సహాయంతో తన ప్రాపంచిక విషయాలలో ప్రయోజనాలను పొందగలడు, కానీ తన దైవం వైపు సవివరంగా మార్గదర్శకత్వం పొందాలంటే మాత్రం ప్రవక్త పై అవతరించిన వహీ (దైవవాణి) కావలసిందే, ఈ విషయంలో దైవ వాణి తప్ప వేరే మార్గం లేదు.

వహీ (ప్రవక్తపై అవతరించే దైవవాణి) యొక్క మార్గదర్శకత్వం లేకుండా మనిషి మార్గదర్శకం పొందలేడు, ఇది లేకుండా మనిషి అంధకారంలో ఉన్నట్టే. అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిస్తున్నాడు.

﴿ٱللَّهُ وَلِيُّ ٱلَّذِينَ ءَامَنُوا۟ يُخْرِجُهُم مِّنَ ٱلظُّلُمَـٰتِ إِلَى ٱلنُّورِ ۖ وَٱلَّذِينَ كَفَرُوٓا۟ أَوْلِيَآؤُهُمُ ٱلطَّـٰغُوتُ يُخْرِجُونَهُم مِّنَ ٱلنُّورِ إِلَى ٱلظُّلُمَـٰتِ﴾ [البقرة: ٢٥٧]

అల్లాహ్ విశ్వసించిన వారి సంరక్షకుడు. ఆయన వారిని చీకటి నుండి తీసి వెలుగులోకి తెస్తాడు. మరియు సత్యాన్ని తిరస్కరించినవారి రక్షకులు కల్పితదైవాలు (తాగూత్); అవి వారిని వెలుగు నుండి తీసి చీకటిలోనికి తీసుకొని పోతాయి

﴿يُخْرِجُهُم﴾

(వారిని బయటకు తీస్తాడు (అంధకారం నుండి))

అని ఈ ఆయతులో అల్లా సెలవిచ్చాడు, ఎందుకంటే దైవ వాణి (వహీ) లేకుండా వారు అంధకారంలో చేరుకుంటారు.

కాంతి ఎన్ని రకాలుగా ఉన్నా కాంతి మాత్రం ఒక్కటే : సాధారణ కాంతి మరియు అగ్ని ఈ రెండూ కాంతి రూపాలే, అలాగే వహీ అనేది ఖురాన్ మరియు సున్నత్ అనే రెండు రోపాలలో ఉన్నా కూడా వహీ మాత్రం ఒక్కటే, అవి రెండూ దైవవాణి(వహీ) రూపాలే.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిస్తున్నాడు.

﴿يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟ ٱلرَّسُولَ﴾ [النساء: ٥٩]

ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్ కు విధేయులై ఉండండి; మరియు ఆయన సందేశహరునికి విధేయులై ఉండండి.

కేవలం తన బుద్ధిబలంతో ఒక వ్యక్తి దైవమైన అల్లాను చేరగలదు అని అవరైనా అంటే 'ఒక వ్యక్తి కాంతి లేకుండానే కళ్ళతో చూడగలడు' అనిచెప్పడంతో సమానము, దృష్టి కోసం కళ్ళూ మరియు కాంతి రెండూ అవసరం.

అల్లా యొక్క మార్గదర్శకం సృష్టిలో ప్రతిజీవి ఆధారపడే కాంతి లాంటిదని అల్లా సెలవిస్తున్నాడు.

﴿فَٱلَّذِينَ ءَامَنُواْ بِهِۦ وَعَزَّرُوهُ وَنَصَرُوهُ وَٱتَّبَعُواْ ٱلنُّورَ ٱلَّذِيٓ أُنزِلَ مَعَهُۥٓ أُوْلَٰٓئِكَ هُمُ ٱلۡمُفۡلِحُونَ﴾

[الأعراف: ١٥٧]

అతనిని సమర్థించి, అతనితో సహకరించి, అతనిపై అతవరింపజేయబడిన జ్యోతిని అనుసరించే వారు మాత్రమే సాఫల్యం పొందేవారు.

ప్రవక్తలను మరియు వారి అనుచరులను మార్గదర్శకం చేసేది అల్లా మాత్రమే.

అల్లా తన వహీ ద్వారా ఏదైతే ఆజ్ఞాపిస్తాడో దానిని మేము సవినయంగా అంగీకరిస్తాము అలాగే దేనినుండైతే నివారించాడో దాని నుండి దూరంగా ఉంటాము, ఆయన వహీ ద్వారా బుద్ధికి అందిన దానిని ధ్రువపరుస్తాము, బుద్ధికి అందని దాని విషయంలో అదెలా ఉందో అలాగే దానిని స్వీకరిస్తాము మరియు శిరసావహిస్తాము.

ఆయన ఆజ్ఞలకు కారణం, మర్మం తెలిసినా తెలియకపోయినా మనస్ఫూర్తిగా అంగీకరిస్తాము. బుద్ధికి అర్థంకాగలిగే విషయాలనెన్నింటినో ఈ ప్రపంచంలో చాలా మంది అర్థం చేసుకోలేరు అలాంటిది బుద్ధికి అందని విషయాల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు.

"అల్లా యొక్క ఆజ్ఞాలలో నా బుద్ధికి అర్థమయ్యే వాటినే నేను విశ్వసిస్తాను, అర్థమవ్వని వాటిని విశ్వసించను" అని ఒక వ్యక్తి అంటే అతను అల్లా యొక్క వహీ(దైవవాణి) కన్నా తన బుద్ధికే ప్రాధాన్యత ఇస్తున్నాడని అర్థం, ఈ ప్రపంచంలో బుద్ధికి ఏమైనా అందలేదు, అర్థం కాలేదు అంటే దానార్థం దాని ఉనికే లేదు అని కాదు, అతని బుద్ధికి అది అందలేదు అని అర్థం.

నేత్రదృష్టికి ఒక హద్దు ఉన్నట్లే బుద్ధికి కూడా ఒక హద్దు ఉంటుంది, కళ్ళతో ఆకాశం వైపు చూస్తే ఒక హద్దు తరువాత కంటికి ఏమీ కనిపించదు, అంటే దాని తరువాత దేని ఉనికీ లేదు అని అర్థం కాదు, దాని తరువాత కూడా ఈ

విశ్వాంతరాలలో ఎన్నో నక్షత్రాలు, గ్రహాలు, పాలపుంతలు ఉన్నాయి కానీ అవేవీ మాకు కనిపించవు, కానీ వాటి ఉనికి మాత్రం కచ్చితంగా ఉంది.

అలాగే చెవుల వినికిడి శక్తి కూడా ఒక హద్దు వరకే ఉంటుంది, మన చుట్టూ ఎన్నో రకాల  శబ్దాలు ఉంటాయి కానీ అవన్నీ మనకు వినిపించవు, మన శక్తికి తగ్గట్టే అవి మనకు వినిపిస్తాయి. ఉదాహరణకు చీమ నడిచేటప్పుడు దాని నుండి సున్నితమైన శబ్దం వెలువడుతుంది కానీ ఆ సున్నిత ధ్వనితరంగాలను వినే శక్తి మనకు లేదు, రోదసిలో ఒక విభిన్న లోకం ఉంది దానిలో అసంఖ్యాకమైన నక్షత్రాలూ, పాలపుంతలు వగైరా ఉన్నాయి కానీ అవేవీ మనకు కానరావు.

# తొమ్మిదవ విభాగం

షరీఅత్(దైవ శాసనం) కేవలం అల్లాకు మాత్రమే చెందినది, తన జ్ఞానము, వివేకముతో అల్లా మాత్రమే హలాల్, హరాంలను నిర్ణయిస్తాడు, ధార్మిక మరియు ప్రాపంచిక మేలు కోసం అల్లా తన షరీఅత్ (దైవశాసనం)ను అవతరింపజేశాడు.

ఏ కాలంలోనూ మరియు ఏ ప్రాంతంలోనూ సృష్టికర్త అయిన అల్లా యొక్క షరీఅత్'లోని ఆజ్ఞలను, నిషేదాలను ఆయన తప్ప మరెవ్వరూ మార్చలేరు.

షరీఅత్'లో ధార్మిక మరియు ప్రాపంచిక రెండు అంశాలు కలగలసి ఉంటాయి, ఇది 'ధార్మిక షరీఅత్' మరియు అది 'ప్రాపంచిక షరీఅత్' అని రెండూ విడివిడిగా ఉండవు.

ధార్మికమైనవి అనగా : నమాజు, ఉపవాసము, హజ్, దిక్ర్, మసీదులు నిర్మించడం వగైరా.

ప్రాపంచికమైనవి : వ్యాపారం, వారసత్వం, వివాహం, విడాకులు, వగైరా.

ఎవరైనా దీనిని విడదీసి, అనగా అల్లా యొక్క ధార్మిక శాసనాలను విశ్వసించి, ప్రాపంచిక శాసనాల విషయంలో అల్లాయేతరుల శాసనాలను విశ్వసించడం చేస్తే అతడు అవిశ్వాసానికి పాల్పడినట్లే.

ఎందుకంటే షరీయత్ మొత్తం కేవలం అల్లాకు చెందినది, అల్లాకు చెందిన షరీయత్ లో అల్లాయేతరుల శాసనాలను విశ్వసించడం బహుదైవారాధనకు సమానం. ఇలాంటి క్రియను అల్లా షిర్క్ అని తెలిపాడు.

﴿إِنِ ٱلۡحُكۡمُ إِلَّا لِلَّهِۚ أَمَرَ أَلَّا تَعۡبُدُوٓاْ إِلَّآ إِيَّاهُۚ ذَٰلِكَ ٱلدِّينُ ٱلۡقَيِّمُ وَلَٰكِنَّ أَكۡثَرَ ٱلنَّاسِ لَا يَعۡلَمُونَ﴾ [يوسف: ٤٠]

బనూ ఇస్రాయీల్ యొక్క అవిశ్వాసం ఇటువంటిదే. దీని గురించి అల్లా ఇలా సెలవిచ్చాడు.

﴿ٱتَّخَذُوٓاْ أَحۡبَارَهُمۡ وَرُهۡبَٰنَهُمۡ أَرۡبَابٗا مِّن دُونِ ٱللَّهِ وَٱلۡمَسِيحَ ٱبۡنَ مَرۡيَمَ وَمَآ أُمِرُوٓاْ إِلَّا لِيَعۡبُدُوٓاْ إِلَٰهٗا وَٰحِدٗاۖ لَّآ إِلَٰهَ إِلَّا هُوَۚ سُبۡحَٰنَهُۥ عَمَّا يُشۡرِكُونَ﴾ [التوبة: ٣١]

వారు (యూధులు మరియు క్రైస్తవులు) అల్లాహ్'ను వదిలి తమ యూధ

మతాచారులను మరియు (క్రైస్తవ)సన్యాసులను మరియు మర్యం కుమారుడైన మసీహ్'ను తమ ప్రభువులుగా చేసుకున్నారు. వాస్తవానికి వారు ఒకేఒక దైవాన్ని ఆరాధించాలని ఆజ్ఞాపింపబడ్డారు, ఆయన అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదు, వారు సాటికల్పించేవాటికి అతీతుడు.

దిగువ ఆయతులో ఈ విషయాన్ని అల్లా షిర్క్ అని తెలిపాడు.

అల్లా తన గ్రంధాన్ని అవతరింపజేశాడు మరియు తన ధర్మశాసనాల(షరీఅత్)ను నిర్ణయించాడు, వర్తమానకాలం, ప్రవక్త (స) పై షరీఅత్ అవతరించినప్పటి కాలం, అలాగే రాబోయే పరిస్థితులు మరియు గడిచిన సంఘటనలు అన్నీ ఆయనకు సమానమే, సర్వం ఆయనకు తెలుసు.

గతంలో జరిగిన సంఘటనల తాలూకు జ్ఞానం ఆయనలో తగ్గడం అనేది జరగదు, వర్తమాన కాలంలో జరిగే సంఘటనల ద్వారా ఆయనలో జ్ఞానం పెరగడం అనేది ఉండదు, గడిచిన కాలం తాలూకు జ్ఞానము, వర్తమానపు కాలపు జ్ఞానము మరియు భవిషత్తు కాలపు జ్ఞానము అన్నీ ఆయనకు సమానమైనవి, ఒకేవిధమైనవి.

"దైవాదేశం" అది అవతరించిన కాలానికి మాత్రమే అది అనుకూలమైనదని, ఆ ఆదేశం ఇతర కాలాలకు అనుకూలమైనది కాదు అని చెప్పడం, పైగా ఇలా చెప్పడం అల్లా ఆదేశానికి విరుద్ధం అని తెలిసి కూడా చెప్పడం అనేది అవిశ్వాసం (కుఫ్ర్) అవుతుంది.

మన కళ్ళముందున్న జ్ఞానం నుండి మరియు మనముందు లేని జ్ఞానం నుండి ఏదైనా గ్రహించేటప్పుడు ఈ రెండింటిలో వ్యత్యాసం ఉంటుంది మరియు దానికి తగ్గట్టు దాని పరిస్థితి కూడా మారుతుంది, అల్లా విషయంలో కూడా ఇలాగే జరిగిద్ది అనుకుంటే మాత్రం పొరపాటే. కొందరు అల్లా యొక్క జ్ఞానం కన్నా తమ జ్ఞానానికి ప్రాధాన్యతనిచ్చి తప్పు చేస్తుంటారు.

మనిషి ప్రస్తుతం తనవద్ద ఉన్న వర్తమాన జ్ఞానాన్ని అల్లా వహీ అవతరింపజేస్తున్నప్పుడు మనిషికి తెలియని జ్ఞానంపై ప్రాధాన్యతనిచ్చి దారి తప్పుతాడు. ఇలా చేయడం అవిశ్వాసం మరియు షిర్క్ అవుతుంది, గోచర మరియు అగోచర రెండు జ్ఞానాలు అల్లాకు సమానంగా ఉంటాయి

﴿ عَٰلِمِ ٱلْغَيْبِ وَٱلشَّهَٰدَةِ فَتَعَٰلَىٰ عَمَّا يُشْرِكُونَ ﴾ [المؤمنون: ٩٢]

ఆయన అగోచర మరియు గోచర విషయాల జ్ఞానం గలవాడు. వారు సాటి కల్పించే భాగస్వాముల కంటే ఆయన అత్యున్నతుడు.

﴿قُلِ ٱللَّهُمَّ فَاطِرَ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ عَٰلِمَ ٱلْغَيْبِ وَٱلشَّهَٰدَةِ أَنتَ تَحْكُمُ بَيْنَ عِبَادِكَ فِي مَا كَانُوا۟ فِيهِ يَخْتَلِفُونَ﴾ [الزمر: ٤٦]

ఇలా అను: "ఓ అల్లాహ్! భూమ్యాకాశాల సృష్టికి మూలాధారుడా! అగోచర గోచరాలను ఎరిగినవాడా! నీవే నీ దాసుల మధ్య ఉన్న భేదాభిప్రాయాలను గురించి తీర్పు చేసేవాడవు."

ప్రాపంచిక విషయాలలో దైవదేశాలను వదిలేసి, కేవలం ధార్మిక విషయాలలో దైవదేశాలను అంగీకరించడం అవిశ్వాసం. అల్లా ధార్మిక విషయాలలో శాసనాలు చేస్తాడు మరియు మనిషి ప్రాపంచిక విషయాలలో శాసనాలు చేస్తాడు అని కొందరు "స్వేచ్ఛావాదులు" మాట్లాడుతుంటారు. యదార్థానికి ఈ రెండిటిలోనూ అల్లా మాత్రమే శాసనాలు చేస్తాడు. ఇలాంటి వారి గురించి అల్లా ఇలా సెలవిస్తున్నాడు.

﴿أَفَتُؤْمِنُونَ بِبَعْضِ ٱلْكِتَٰبِ وَتَكْفُرُونَ بِبَعْضٍ﴾ [البقرة: ٨٥]

మీరు గ్రంథంలోని కొన్ని విషయాలను విశ్వసించి, మరి కొన్నింటిని తిరస్కరిస్తారా?

అల్లా యొక్క శాసనాలలో కొన్నింటిని తిరస్కరించినా అది అన్నింటినీ తిరస్కరించినట్లే అవుతుంది.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరింపజేసిన గ్రంధము మరియు వివేకముద్వారా అల్లా తన ఆదేశాలను ప్రజలకు ఇచ్చాడు.

﴿وَأَنِ ٱحْكُم بَيْنَهُم بِمَآ أَنزَلَ ٱللَّهُ وَلَا تَتَّبِعْ أَهْوَآءَهُمْ وَٱحْذَرْهُمْ أَن يَفْتِنُوكَ عَنۢ بَعْضِ مَآ أَنزَلَ ٱللَّهُ إِلَيْكَ﴾ [المائدة: ٤٩]

మరియు (ఓ ప్రవక్తా!) నీవు అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం వారి మధ్య తీర్పు చెయ్యి మరియు వారి వ్యర్థ కోరికలను అనుసరించకు. అల్లాహ్ నీపై అవతరింపజేసిన కొన్ని శాసనాల నుండి వారు నిన్ను తప్పించకుండా జాగ్రత్తగా ఉండు.

ఈ ఆయతులో వివాద సమయాలలో ఆదేశిక నిర్ణయాల గురించి ప్రస్తావించబడింది మరియు అల్లా యొక్క ఆదేశపరిధి నుండి బయటకు వచ్చేయడాన్ని 'ఫిత్నా'గా చెప్పబడింది.

ఏదైనా విషయంలో వహీ ద్వారా నేరుగా వివరణ లేనప్పుడు ధర్మాదేశాలను ఆధారం చేసుకుని ధర్మపండితులు దానిని వివరిస్తారు, అయితే ఈ వివరణ నిరూపిత దైవాదేశాలకు విరుద్ధంగా ఉండకూడదు.

దైవాదేశంపై ప్రజల సంఖ్యాధిక్యతకు, మెజారిటీకు ప్రాధాన్యం అవ్వబడదు, ఇదే గనక సమ్మతమై ఉంటే, దైవప్రవక్తలకు ధర్మంతో సంబంధం ఉండేది కాదు. యదార్థానికి ప్రవక్తలందరూ అధర్మం పై మెజారిటీ కలిగిన ప్రజల మధ్యనే వచ్చారు, సంఖ్యాధికులుగా ఉన్న వీరి మధ్యనే వీరు ఎదిగారు, వీరందరినీ ఎదుర్కొనే దైవప్రవక్తలు పైకొచ్చారు.

# పదవ విభాగం

సృష్టిని సృష్టించక ముందే అల్లా ఒక లెక్క ప్రకారం దాని విధిని నిర్దేశించి ఉన్నాడు. దాని గురించి అల్లా ఇలా సెలవిస్తున్నాడు.

﴿وَخَلَقَ كُلَّ شَيْءٍ فَقَدَّرَهُۥ تَقْدِيرًا﴾ [الفرقان: ٢]

"మరియు ఆయన ప్రతి దానిని సృష్టించి, దానికొక విధిని నిర్ణయించాడు"

మరోచోట ఇలా సెలవిచ్చాడు :

﴿إِنَّا كُلَّ شَيْءٍ خَلَقْنَٰهُ بِقَدَرٍ﴾ [القمر: ٤٩ ، ٥٠]

నిశ్చయంగా, మేము ప్రతి దానిని ఒక విధివ్రాత (ఖద్ర్) తో సృష్టించాము.

మరో చోట ఇలా సెలవిచ్చాడు.

﴿وَكَانَ أَمْرُ ٱللَّهِ قَدَرًا مَّقْدُورًا﴾ [الأحزاب: ٣٨]

మరియు అల్లాహ్ ఆజ్ఞ, నిర్దేశింపబడిన (తిరుగులేని) శాసనం;

విధియొక్క  మంచి, చెడు రెండింటినీ అల్లయే సృష్టించాడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు:

"**وتؤمن بالقدر خيره وشره**". (رواه مسلم)

మరియు నువ్వు విధి యొక్క మంచీ, చెడులను విశ్వసించాలి.(ముస్లిం)

విధిని నిర్దేశించడానికి జ్ఞానం అత్యంత అవశ్యం, సర్వజ్ఞాని అయిన అల్లా తన జ్ఞానంతో విధిని రాశాడు.

విధి గురించి జ్ఞానం కలిగిన వాడే విధులను నిర్దేశించగలడు, వీటి గురించిన సమూల వివరాలు, సూక్ష్మ అంశాలు, వాటి ప్రదేశాలు, వాటిలో జరిగే మార్పులు, వాటి ఆరంభాలు మరియు అంతాలు, తదితర విషయాలన్నీ వాటిని సృష్టించిన వాడికే తెలుసు మరియు ఆయనే వాటిని రాయగలడు.

﴿لِتَعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ وَأَنَّ ٱللَّهَ قَدْ أَحَاطَ بِكُلِّ شَيْءٍ عِلْمًۢا﴾ [الطلاق: ١٢]

"నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు మరియు వాస్తవానికి అల్లాహ్ తన జ్ఞానంతో ప్రతిదానిని పరివేష్టించి వున్నాడని మీరు తెలుసుకోవటానికి".

﴿أَلَا يَعۡلَمُ مَنۡ خَلَقَ وَهُوَ ٱللَّطِيفُ ٱلۡخَبِيرُ﴾ [الملك: ١٤]

ఏమిటీ? పుట్టించిన వాడికే తెలియదా మరియు ఆయన సూక్ష్మ గ్రాహి, సర్వం తెలిసినవాడు.

అల్లా యొక్క విధిని తిరస్కరించినవాడు అల్లా యొక్క జ్ఞానాన్ని తిరస్కరించినట్టే, అతని జ్ఞానాన్ని తిరస్కరించిన వాడు అతని విధిని తిరస్కరించినట్టే.

సృష్టియొక్క విధి అల్లా వద్ద ఒక గ్రంధంలో వ్రాయబడి ఉంది.

﴿مَّا فَرَّطۡنَا فِي ٱلۡكِتَٰبِ مِن شَيۡءٖۚ ثُمَّ إِلَىٰ رَبِّهِمۡ يُحۡشَرُونَ﴾ [الأنعام: ٣٨]

"మేము గ్రంథంలో ఏ కొరతా చేయలేదు"

﴿وَكُلَّ شَيۡءٍ أَحۡصَيۡنَٰهُ فِيٓ إِمَامٖ مُّبِينٖ﴾ [يس: ١٢]

"మరియు ప్రతి విషయాన్ని మేము స్పష్టమైన గ్రంథంలో వ్రాసిపెడుతున్నాము".

అల్లా యొక్క సృష్టి రెండు రకాలు :

1 : స్వతహాగా ఎటువంటి ఐచ్ఛికం(option) లేనిది :

ఉదాహరణకు: సూర్యచంద్రులు, నక్షత్రాలు వగైరా.

2 : సొంత ఐచ్ఛికం కలవి. ఉదాహరణకు: మానవులు, జిన్నులు, దైవదూతలు.

వీరి స్వీయ సంకల్ప ప్రమేయం లేకుండా అల్లా వీరిని నడపడు, బలవంతంగా తప్పు చేయించి దానిపై శిక్షించడు, అలాగే అల్లా ఇచ్ఛ లేనిదే వారు తమ సొంత సంకల్పాలను, ఇచ్ఛలను అమలుపరచలేరు, ఒక క్రియ యొక్క ఇచ్ఛ లేదా కోరిక వారి ఇష్టంతో చేసినా వారి ఈ ఇష్టం అల్లా యొక్క ఇష్టం యొక్క ఆధీనంలో ఉంటుంది.

﴿إِنۡ هُوَ إِلَّا ذِكۡرٞ لِّلۡعَٰلَمِينَ ٢٧ لِمَن شَآءَ مِنكُمۡ أَن يَسۡتَقِيمَ ٢٨ وَمَا تَشَآءُونَ إِلَّآ أَن يَشَآءَ ٱللَّهُ رَبُّ ٱلۡعَٰلَمِينَ﴾ [التكوير: ٢٨ – ٢٩]

"ఇది (ఈ ఖుర్ఆన్) సర్వలోకాలకు ఒక హితోపదేశం. మీలో, ఋజుమార్గంలో నడవ దలచుకున్న ప్రతివాని కొరకు, మరియు సర్వలోక ప్రభువైన అల్లా తలచనంతవరకు, మీరు తలచినంత మాత్రాన ఏమీ కాదు".

మనుషులు చేసే క్రియలను అల్లాయే సృష్టిస్తాడు.

﴿قَالَ أَتَعۡبُدُونَ مَا تَنۡحِتُونَ ٩٥ وَٱللَّهُ خَلَقَكُمۡ وَمَا تَعۡمَلُونَ﴾ [الصافات: ٩٥ – ٩٦]

అప్పుడు (ఇబ్రాహీమ్) వారితో అన్నాడు: "ఏమీ? మీరు చెక్కిన వాటినే మీరు ఆరాధిస్తారా?"

కారణాల(అస్'బాబ్ )ను మరియు వాటి ప్రతిఫలాల(నతాయెజ్)ను అల్లాయే సృష్టిస్తాడు, కారణాలను ప్రతిఫలాలకోసం కారకాలుగా చేస్తాడు, ఈ సమస్తలోకాన్ని పద్ధతి ప్రకారంగా నడపడానికి తన అగోచర వివేకము మరియు అనంత జ్ఞానముతో ఆయన ఈ వ్యవస్థను రచించాడు.

అల్లా చేసిన విధిలోని అగోచర వివేకం, యదార్ధం, బుద్ధికి అర్ధం కాకపోయినా దానిని విశ్వసించాలి, కొన్ని లోతైన వివేకాలు బుద్ధికి అర్ధం కావు, బుద్ధి అనేది ఒక పాత్ర లాంటిది, దైవం యొక్క కొన్ని వివేకాలు సముద్రం వంటివి, ఒక సముద్రం పాత్రలో ఇమడదు, ఒకవేళ దానిలో ఇమిడ్చినా దానిని తట్టుకునే శక్తి ఉండకపోవడంతోపాటు గందరగోళ స్థితి ఉత్పన్నమవుతుంది.

బుద్ధికి అందని కొన్ని అగోచర వివేకాలగురించి తదేకంగా ఆలోచిస్తూఉంటే అవి అర్ధంగాక పోగా వాటివల్ల ఇబ్బంది, బాధ కలుగుతాయి, మిట్ట మధ్యాహ్నపు ప్రకాశవంతమైన సూరీడును తదేకంగా చూస్తూఉంటే కళ్ళకు బాధ కలిగించడం తప్ప మరేమీ ఒరగదు.

# పదకుండవ విభాగం

మరణం తథ్యం. దీని గురించి అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿كُلُّ مَنْ عَلَيْهَا فَانٍ ۝٢٦ وَيَبْقَىٰ وَجْهُ رَبِّكَ ذُو الْجَلَالِ وَالْإِكْرَامِ﴾ [الرحمن: ٢٦ – ٢٧]

దానిపై (భూమిపై) నున్నది ప్రతిదీ నశిస్తుంది. మరియు మిగిలివుండేది, కేవలం మహిమాన్వితుడు మరియు పరమదాత అయిన నీ ప్రభువు ముఖం (ఉనికి) మాత్రమే!

మౌలిక విశ్వాసంలో భాగం:

సమాధిలో జరిగే విషయాలపై విశ్వాసం: మరణం తరువాత సమాధిలో ఉండే మంచి లేదా చెడు స్థితి అనగా సమాధిలో కలిగే శిక్ష మరియు సౌఖ్యాల గురించి వహీ (దైవవాణి) ద్వారా తెలిసిన విషయాలను విశ్వసించడం కూడా మౌలిక విశ్వాసంలో భాగము.

మరణం తరువాత మరలా బ్రతికించబడడం పై విశ్వాసం :

అల్లా తన దివ్య గ్రంధంలో ఇలా సెలవిస్తున్నాడు:

﴿وَنُفِخَ فِي الصُّورِ فَإِذَا هُم مِّنَ الْأَجْدَاثِ إِلَىٰ رَبِّهِمْ يَنسِلُونَ﴾ [يس: ٥١]

మరియు (మరొకసారి) బాకా ఊదబడి నప్పుడు, వారంతా గోరీల నుండి (లేచి) తమ ప్రభువు వైపునకు వేగంగా పరిగెత్తుకుంటూ వస్తారు.

దీనిని సందేహించడం అంటే అల్లాను తిరస్కరించడమే (కుఫ్ర్) అవుతుంది.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿وَأَمَّا الَّذِينَ كَفَرُوا أَفَلَمْ تَكُنْ آيَاتِي تُتْلَىٰ عَلَيْكُمْ فَاسْتَكْبَرْتُمْ وَكُنتُمْ قَوْمًا مُّجْرِمِينَ ۝٣١ وَإِذَا قِيلَ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ وَالسَّاعَةُ لَا رَيْبَ فِيهَا قُلْتُم مَّا نَدْرِي مَا السَّاعَةُ إِن نَّظُنُّ إِلَّا ظَنًّا وَمَا نَحْنُ بِمُسْتَيْقِنِينَ﴾ [الجاثية: ٣١ – ٣٢]

మరియు సత్యాన్ని తిరస్కరించిన వారితో (ఇలా అనబడుతుంది): "మీకు మా సూచనలు వినిపించబడలేదా? కాని మీరు దురహంకారంలో పడిపోయారు మరియు అపరాధులై పోయారు."

మరియు: "నిశ్చయంగా, అల్లాహ్ వాగ్దానం సత్యం మరియు అంతిమ ఘడియను

గురించి ఎలాంటి సందేహం లేదు." అని అన్నప్పుడు మీరన్నారు: "ఆ అంతిమ ఘడియ ఏమిటో మాకు తెలియదు. అది కేవలం ఒక ఊహాగానం తప్ప మరేమీ కాదని మేము భావిస్తున్నాము. మేము దానిని ఏ మాత్రం నమ్మే వారము కాము."

**(ప్రళయ దినం నాడు)లెక్క చూడబడడం పై విశ్వాసం:** తీర్పు దినాన్ని తిరస్కరించేవారి గురించి అల్లా తన దివ్యగ్రంథంలో ఇలా సెలవిస్తున్నాడు:

﴿بَلۡ كَذَّبُواْ بِٱلسَّاعَةِۖ وَأَعۡتَدۡنَا لِمَن كَذَّبَ بِٱلسَّاعَةِ سَعِيرًا﴾ [الفرقان: ١١]

వాస్తవానికి వారు ఆ అంతిమ ఘడియను అబద్ధమని తిరస్కరించారు. మరియు ఆ అంతిమ ఘడియను అబద్ధమని తిరస్కరించే వారి కొరకు మేము జ్వలించే నరకాగ్నిని సిద్ధపరచి ఉంచాము.

**తీర్పుదినాన లెక్క చూడబడడం పై విశ్వాసం :**

తన దివ్య వచనంలో సృష్టికర్త ఇలా సెలవిస్తున్నాడు.

﴿وَنَضَعُ ٱلۡمَوَٰزِينَ ٱلۡقِسۡطَ لِيَوۡمِ ٱلۡقِيَٰمَةِ فَلَا تُظۡلَمُ نَفۡسٞ شَيۡـٔٗاۖ وَإِن كَانَ مِثۡقَالَ حَبَّةٖ مِّنۡ خَرۡدَلٍ أَتَيۡنَا بِهَاۗ وَكَفَىٰ بِنَا حَٰسِبِينَ﴾ [الأنبياء: ٤٧]

మరియు పునరుత్థాన దినమున మేము సరిగ్గా తూచే త్రాసులను ఏర్పాటు చేస్తాము. కావున ఏ వ్యక్తికి కూడా ఏ మాత్రం అన్యాయం జరుగదు. ఒకవేళ ఆవగింజంత కర్మ ఉన్నా మేము దానిని ముందుకు తెస్తాము, మరియు లెక్క చూడటానికి మేమే చాలు!

మంచీ, చెడు ఫలితాలను, స్వర్గనరకాలను విశ్వసించడం:

దీని గురించి అల్లా ఇలా సెలవిస్తున్నాడు:

﴿فَأَمَّا ٱلَّذِينَ شَقُواْ فَفِي ٱلنَّارِ لَهُمۡ فِيهَا زَفِيرٞ وَشَهِيقٌ﴾ [هود: ١٠٦]

దౌర్భాగ్యులైన వారు నరకాగ్నిలో చేరుతారు, అక్కడ వారు దుఃఖం వల్ల మూలుగుతూ ఉంటారు మరియు వెక్కి వెక్కి ఏడుస్తూ ఉంటారు.

﴿وَأَمَّا ٱلَّذِينَ سُعِدُواْ فَفِي ٱلۡجَنَّةِ﴾ [هود: ١٠٨]

ఇక భాగ్యవంతులైన వారు, స్వర్గంలో శాశ్వతంగా ఉంటారు.

అవిశ్వాసులు నరకంలో విశ్వాసులు స్వర్గంలో ఉంటారు.

అల్లా ఇలా సెలవిస్తున్నాడు:

﴿ فَأَمَّا ٱلَّذِينَ كَفَرُواْ فَأُعَذِّبُهُمۡ عَذَابٗا شَدِيدٗا فِي ٱلدُّنۡيَا وَٱلۡأٓخِرَةِ وَمَا لَهُم مِّن نَّٰصِرِينَ ٥٦ وَأَمَّا ٱلَّذِينَ ءَامَنُواْ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ فَيُوَفِّيهِمۡ أُجُورَهُمۡۗ وَٱللَّهُ لَا يُحِبُّ ٱلظَّٰلِمِينَ ﴾ [آل عمران: ٥٦ – ٥٧]

"ఇక సత్యతిరస్కారులకు ఇహలోకంలో మరియు పరలోకంలోనూ కఠినమైన శిక్ష విధిస్తాను. మరియు వారికి సహాయం చేసేవారు ఎవ్వరూ ఉండరు."

మరియు విశ్వసించి సత్కార్యాలు చేసే వారికి (అల్లాహ్) పరిపూర్ణ ప్రతిఫలం ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ దుర్మార్గులు అంటే ఇష్టపడడు.

అంతిమదినానికి సంబంధించిన పుల్ సిరాత్, త్రాసు, కౌసర్ నీటికొలను, మంచి చెడు కార్యాల కర్మల పత్రాలు ఇవ్వబడడం, వగైరా ఏవైతే ఖురాను మరియు హదీసులో ప్రస్తావించబడ్డాయో వీటన్నిటినీ విశ్వసించడం తప్పనిసరి.

# పన్నెండవ విభాగం

సమూహం(జమాత్)తో కలిసి ఉండడం తప్పనిసరి, నాయకుడు లేకుండా జమాత్ అనేది ఉండదు, విశ్వాసి అయిన ముస్లింల నాయకుడికి విధేయతగా ఉండడం అంటే అల్లాకు విధేయతగా ఉండడమే.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిస్తున్నాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ أَطِيعُواْ ٱللَّهَ وَأَطِيعُواْ ٱلرَّسُولَ وَأُوْلِي ٱلْأَمْرِ مِنكُمْ ﴾ [النساء: ٥٩]

ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్'కు విధేయులై ఉండండి; మరియు ఆయన సందేశహరునికి విధేయులై ఉండండి మరియు మీలో అధికారం అప్పగించబడిన వారికి కూడా!

ఒక అవిశ్వాస(కాఫిర్) నాయకుడికి బైఅత్ చేయడం అసమ్మతమతమైనది, అతని విధేయత తప్పనిసరి కాదు. అయితే అతని సొంత ప్రాపంచిక స్వార్ధల విషయంలో కాకుండా జనాల ప్రాపంచిక వృద్ధి విషయాలలో అతనికి విధేయతగా ఉండవచ్చు.

పాలకుడు విద్యావంతుడు కాకపోతే తన దగ్గర ఒక విద్యావంతుడిని నియమించుకొని అతని ద్వారా ధార్మిక మరియు ప్రాపంచిక బాధ్యతలు నిర్వర్తించాలి.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿ وَإِذَا جَآءَهُمۡ أَمۡرٞ مِّنَ ٱلۡأَمۡنِ أَوِ ٱلۡخَوۡفِ أَذَاعُواْ بِهِۦۖ وَلَوۡ رَدُّوهُ إِلَى ٱلرَّسُولِ وَإِلَىٰٓ أُوْلِي ٱلۡأَمۡرِ مِنۡهُمۡ لَعَلِمَهُ ٱلَّذِينَ يَسۡتَنۢبِطُونَهُۥ مِنۡهُمۡ ﴾ [النساء: ٨٣]

మరియు వారు (ప్రజల గురించి) ఏదైనా శాంతివార్త గానీ లేదా భయవార్త గానీ వినినప్పుడు, దానిని వ్యాపింపజేస్తారు. అలా చేయకుండా వారు దానిని సందేశహరునికో, లేదా వారిలో నిర్ణయాధికారం గలవారికో తెలియజేసి ఉంటే! దానిని విచారించ గలవారు, వారి నుండి దానిని విని అర్థం చేసుకునే వారు.

అనగా ధార్మిక విషయాలు కేవలం ధర్మ జ్ఞానం కలిగిన వారు మాత్రమే వివరించాలి, విచారించాలి.

పాలకుడిపై తిరుగుబాటు చేయడం సమ్మతించబడదు, ఎప్పుడూ అతడికి

విధేయతగా ఉండాలి, అతని నిర్ణయాలతో విబేధించకూడదు, స్పష్టమైన అవిశ్వాసపు(కుఫ్ర్) కార్యాలు చేస్తే తప్ప అతను బాధపెట్టినా సహనం వహించాలి.

عَنْ أُمِّ سَلَمَةَ، زَوْجِ النَّبِيِّ صلى الله عليه وسلم عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم أَنَّهُ قَالَ **"إِنَّهُ يُسْتَعْمَلُ عَلَيْكُمْ أُمَرَاءُ فَتَعْرِفُونَ وَتُنْكِرُونَ فَمَنْ كَرِهَ فَقَدْ بَرِئَ وَمَنْ أَنْكَرَ فَقَدْ سَلِمَ وَلَكِنْ مَنْ رَضِيَ وَتَابَعَ"**. قَالُوا يَا رَسُولَ اللَّهِ أَلاَ نُقَاتِلُهُمْ قَالَ **"لاَ مَا صَلَّوْا"**.

"ఉమ్మే సలమ రదియల్లాహు అన్'హా వారి ఉల్లేఖనం : మహనీయ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : మీ పై నియమించబడే నాయకులలో కొందరిని మీరు వారిపట్ల (వారు ధర్మబద్ధంగా నడుచుకోవడం వలన) ఇష్టతతో ఉంటారు మరి కొందరిపట్ల (వారు చేసే ధర్మ విరుద్ధ పనుల వలన)అఇష్టతతొ ఉంటారు, ఎవరైతే (ఈ అధర్మ కార్యాలను) మనస్సులో అసహ్యించుకుంటాడో అతడు క్షేమంగా ఉన్నట్టు, ఎవరైతే ఈ అధర్మ కార్యాలలో పాలు పంచుకోడో అతడు సురక్షితంగా ఉన్నట్టు. కానీ ఎవరైతే సమ్మతించి వాటిని అనుసరిస్తాడో (అతను పాపాత్ముడు అవుతాడు). అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి అనుచరులు ఇలా ప్రశ్నించారు. ఓ ప్రవక్తా మేము అలాంటి నాయకులకు వ్యతిరేకంగా పోరాడవచ్చా?, దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా బదులిచ్చారు : వారు (నాయకులు) నమాజు స్థాపిస్తున్నంత కాలం వారితో పోరాడవద్దు.

అలాంటివారికి సదోపదేశం చేయాలి, చెడు తగ్గేవిధంగా అతనికి జ్ఞానము, సద్'సంకల్పము మరియు వివేకముతో సదోపదేశం చేయాలి, మంచి సలహాలు ఇవ్వాలి, అలాగే సద్'సందేశం సమస్యను పరిష్కరించే విధంగా ఉండాలి కానీ పెంచేదిగా ఉండకూడదు.

وَعَنْ تَمِيم الدَّارِيِّ – رضى الله عنه – قَالَ: قَالَ – صلى الله عليه وسلم – **"اَلدِّينُ اَلنَّصِيحَةُ ثَلَاثًا"**. قُلْنَا: لِمَنْ يَا رَسُولَ اَللَّهِ؟ قَالَ: **"لِلَّهِ وَلِكِتَابِهِ وَلِرَسُولِهِ وَلِأَئِمَّةِ اَلْمُسْلِمِينَ وَعَامَّتِهِمْ"** (مُسْلِمٌ).

తమీమ్ దారీ రదియల్లాహు అన్'హు ద్వారా ఉల్లేఖించబడిన హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : "ధర్మము అంటే సద్'సందేశము, ధర్మము అంటే సద్'సందేశము, ధర్మము అంటే సద్'సందేశము" (అని మూడు సార్లు సెలవిచ్చారు) (అప్పుడు)మేము 'ఎవరికోసం అని అడిగాము?. "అల్లా కోసం, ఆయన గ్రంథం కోసం, ముస్లిముల నాయకులకోసం మరియు సాధారణ జనాల కోసం" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు సెలవిచ్చారు.

అతని తప్పులను ఎంచడమే లక్ష్యంగా పెట్టుకొని వ్యవహరించడం, అవమానించడం,

స్థాయిని దిగజార్చడం లాంటి పనులు చేయకూడదు, వ్యక్తిగతంగా అతనిని సరిదిద్దాడానికి, సంస్కరించడానికకే ప్రయత్నించాలి.

ఒక వేళ అతను ప్రజలవిషయంలో దైవధర్మశాసనాలకు(షరీయత్) విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొని వాటిని ప్రాచూర్యం కలిగిస్తుంటే ఈ విషయంలో అతనికి హితోపదేశం చేయాలి, అతని ఈ తప్పును గుర్తించి దానిని విరమించుకుంటే మంచిదే. అలా లేని పక్షంలో ప్రజలలో వెళ్ళి ధర్మానికి విరుద్ధంగా జరుగుతున్న తప్పును ప్రజలు చేయకుండా వారిని అవగాహన కలిగించాలి. ఇలా చేయడం ధార్మికంగా తప్పనిసరి, ఇలా చేయకపోతే దైవశాసనం మారిపోయే, ధర్మం సమసిపోయే అవకాశం ఉంది.

దిగువ చెప్పుకున్న హదీసు యొక్క ఉద్దేశం కూడా అదే: తమీమ్ దారీ రదియల్లాహు అన్'హు ద్వారా ఉల్లేఖించబడిన హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : "ధర్మము అంటే సద్'సందేశము" అల్లా కోసం, ఆయన గ్రంధం కోసం, ముస్లిముల నాయకులకోసం మరియు సాధారణ జనాల కోసం" .

ఇతర విషయాలకన్నా కూడా ఇవి అధిక ప్రాధాన్యత కలవి.

ధర్మకర్తలు ప్రజల ప్రయోజనాలు, వారిని మంచిని కలిగించే విషయంలో తప్పించుకునే ధోరణి అవలంబించకూడదు.

ప్రాపంచిక విషయాలలో తనకోసం నిడారంబరమైన మరియు ఆర్భాటాలు లేని జీవితానికి ప్రాధాన్యతనిస్తే అది హర్షణీయమే కానీ ప్రజల ప్రాపంచిక జీవితంలో మాత్రం ఇలా కోరుకుంటే అది హర్షణీయం కాదు. ఎల్లప్పుడూ బాధితుల పాక్షాన నిలబడడానికి ప్రయత్నించాలి, ఒక్క రూపాయి కోసమైనా సరే వారి తరుపున పోరాడాలి, చిన్న ఖర్జూరపు ముక్కతోనైనా సరే ఆకలిగున్నవాని ఆకలిని తీర్చడానికి ప్రయత్నించాలి.

ధర్మకర్తలకు ఒక నైతిక అధికారం ఉంటుంది, వారు ప్రజల ప్రాపంచిక అంశాలను సరిదిద్దాడానికి ప్రయత్నించాలి, ఎందుకంటే అది వారి ధార్మిక అంశాలను సరిదిద్దాడానికి ఒక ద్వారం వంటిది. ఇలాంటి ఉదాహరణలు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి జీవితంలో పలుచోట్ల కానవస్తాయి. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం వారు తన జీవితంలో ఎప్పుడూ కూడా ధనం కోసం వెంపర్లాడలేదు అయితే బరీరా(సహాబీయ) మరియు ఇతరుల కోసం చిన్నపాటి దీనారు కోసం వారిపక్షాన పోరాడారు, దీని గురించి జనాలలో ప్రసంగించారు కూడా.

# పదమూడవ విభాగం

దైవమార్గంలో పరిశ్రమించడం, పోరాడడం అనేది అంతిమదినం వరకూ నడుస్తూనే ఉంటుంది, ఖురాన్ ఉన్నంత వరకు ఈ ఆదేశం రద్దు అవ్వదు.

جَابِرَ بْنَ عَبْدِ اللَّهِ، يَقُولُ سَمِعْتُ رَسُولَ اللَّهِ صلى الله عليه وسلم يَقُولُ: **"لاَ تَزَالُ طَائِفَةٌ مِنْ أُمَّتِي يُقَاتِلُونَ عَلَى الْحَقِّ ظَاهِرِينَ إِلَى يَوْمِ الْقِيَامَةِ "**. (مسلم)

జాబిర్ బిన్ అబ్దుల్లా రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా చెప్పడం నేను విన్నాను : ప్రళయదినం దినం వచ్చే వరకు నా ఉమ్మత్'లోని ఒక వర్గం ఎల్లప్పుడూ ధర్మం కోసం పోరాడుతూనే ఉంటుంది. (ముస్లిం).

దాడి జరిగినప్పుడు తక్షణ స్వీయ రక్షణ కోసం పోరాడడానికి నాయకుడి లేదా అధ్యక్షుడి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు, ఎందుకంటే అప్పటి ఉద్దేశం ఆకస్మికంగా వచ్చిన ఆపద నుండి బయటపడడం ధన, మాన, ప్రాణాలను రక్షించుకోవడం అవసరం కాబట్టి.

మహనీయ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు :

عَنْ سَعِيدِ بْنِ زَيْدٍ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: **"مَنْ قُتِلَ دُونَ مَالِهِ فَهُوَ شَهِيدٌ وَمَنْ قُتِلَ دُونَ أَهْلِهِ أَوْ دُونَ دَمِهِ أَوْ دُونَ دِينِهِ فَهُوَ شَهِيدٌ "**.

సయీద్ బిన్ జైద్ రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : తన ధనాన్ని కాపాడుకోవడం కోసం పోరాడుతూ చనిపోయినవాడు, తన కుటుంబ ప్రాణాలు కాపాడుకోవడం కోసం పోరాడుతూ చనిపోయినవాడు, తన ధర్మన్ని కాపాడుకోవడం కోసం పోరాడుతూ చనిపోయినవాడు దైవమార్గంలో వీరమరణం పొందినట్టే.

عَنْ قَابُوسَ بْنِ مُخَارِقٍ عَنْ أَبِيهِ قَالَ وَسَمِعْتُ سُفْيَانَ الثَّوْرِيَّ يُحَدِّثُ بِهَذَا الْحَدِيثِ قَالَ جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم فَقَالَ الرَّجُلُ يَأْتِينِي فَيُرِيدُ مَالِي. قَالَ: **"ذَكِّرْهُ بِاللَّهِ"**. قَالَ: فَإِنْ لَمْ يَذَّكَّرْ قَالَ: **"فَاسْتَعِنْ عَلَيْهِ مَنْ حَوْلَكَ مِنَ الْمُسْلِمِينَ"**. قَالَ: فَإِنْ لَمْ يَكُنْ حَوْلِي أَحَدٌ مِنَ الْمُسْلِمِينَ قَالَ: **"فَاسْتَعِنْ عَلَيْهِ بِالسُّلْطَانِ"**. قَالَ: فَإِنْ نَأَى السُّلْطَانُ عَنِّي قَالَ: **"قَاتِلْ دُونَ مَالِكَ حَتَّى تَكُونَ مِنْ شُهَدَاءِ الآخِرَةِ أَوْ تَمْنَعَ مَالَكَ"**. (النسائي)

ఖాబూస్ బిన్ ముఖారిక్ వారి తండ్రి నుండి ఇల్లేఖిస్తున్నారు: ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వచ్చి ఇలా ప్రశ్నించాడు: ఒకడు నా ధనం (అన్యాయంగా తీసేసుకోవడానికి) అడిగితే నేనేం చేయాలి?. అతనిని అల్లాను(అలా చేయడం దైవదృష్టిలో తప్పని) గుర్తు చేయి అని సమాధానమిచ్చారు. దానికి అతను వినకపోతే అప్పుడేం చేయాలి అని మరలా ప్రశ్నించాడు. (ఆ సమయంలో) నీకు అందుబాటులో ఉన్న వారి సహాయాన్ని అర్థించు అని సమాధానమిచ్చారు. నాకు అందుబాటులో ఎవ్వరూ లేకపోతే అప్పుడేం చేయాలి అని మరలా ప్రశ్నించాడు. అతనికి వ్యతిరేకంగా రాజు నుండి సహాయాన్ని అర్థించు అని సెలవిచ్చారు. రాజు నా మాట వినకపోతే అప్పుడేం చేయాలి అని అడిగాడు. నీ ధనం కోసం పోరాడు, చనిపోతే తీర్పుదినాన అమరవీరుల చెంత చేరుతావు, ఒకవేళ పోరాటంలో గెలిస్తే నీ ధనాన్ని నువ్వు దక్కించుకుంటావు అని సమాధానమిచ్చారు. (నసయి)

దైవ మార్గంలో ప్రరిశ్రమ, పోరాటం చేసేటప్పుడు సంకల్పం మాత్రం కేవలం దైవధర్మ ఔన్నత్యం మాత్రమే అయిఉండాలి.

وعن أبي موسى، رضي الله عنه أن أعرابيا أتى النبي صلى الله عليه وسلم فقال: يا رسول الله الرجل يقاتل للمغنم، والرجل يقاتل ليذكر، والرجل يقاتل ليرى مكانه؟ وفي رواية: يقاتل شجاعة، ويقاتل حَمِيّة. وفي رواية: ويقاتل غضبًا، فمن في سبيل الله؟ فقال رسول الله صلى الله عليه وسلم: ”**من قاتل لتكون كلمة الله هي العليا، فهو في سبيل الله**“. (متفق عليه)

అబూ మూసా అల్'అష్'అరీ రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం : ఒక పల్లెవ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వచ్చి ఇలా ధర్మ సందేహం వెలిబుచ్చాడు : ఒక వ్యక్తి యుద్ధంలో దొరికే సంపద (మాలే గనీమత్) కోసం యుద్ధం చేస్తాడు, ఒక వ్యక్తి పేరు ప్రతిష్టల కోసం యుద్ధం చేస్తాడు, ఒక వ్యక్తి ఉన్నత హోదా కోసం యుద్ధం చేస్తాడు (దీని గురించి మీరేమంటారు). దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సమాధానమిచ్చారు: 'ఎవరైతే దైవ ధర్మోన్నతి కోసం యుద్ధం చేస్తాడో అతను మాత్రమే దైవమార్గంలో పోరాడినట్టు'. (బుఖారీ, ముస్లిం)

దైవమార్గంలో పోరాటం విషయంలో దేశాధ్యక్షుడి అనుమతి తప్పనిసరి, అతనికి విధేయతగా ఉండాలి, ధర్మ వ్యతిరేఖత లేని విషయాలలో అతనికి సహకరించాలి.

أَبَا هُرَيْرَةَ - رضى الله عنه - أَنَّ رَسُولَ اللَّهِ صلى الله عليه وسلم قَالَ: ”**مَنْ أَطَاعَنِي فَقَدْ أَطَاعَ اللَّهَ، وَمَنْ عَصَانِي فَقَدْ عَصَى اللَّهَ، وَمَنْ أَطَاعَ أَمِيرِي فَقَدْ أَطَاعَنِي، وَمَنْ عَصَى أَمِيرِي فَقَدْ عَصَانِي**“.

దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : నాకు విధేయత చూపడం అంటే అల్లాకు విధేయత చూపడమే, నాకు విధేయత చూపని వాడు అల్లాకు కూడా విధేయత చూపనట్టే, నాయకుడి పట్ల విధేయతగా ఉంటే నా పట్ల విధేయతగా ఉన్నట్లే, నాయకుడికి అవిధేయతగా ఉంటే నాకు అవిధేయతగా ఉన్నట్లే.

# పద్నాల్గవ విభాగం

ప్రవక్తల తరువాత అత్యుత్తమ వ్యక్తులు :

ప్రవక్త ముహమ్మద్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి అనుచరులు (సహాబీలు) ప్రవక్తల తరువాత అత్యున్నతమైన మానవులు. వీరి గురించి అల్లా తన దివ్యగ్రంధంలో ఇలా కీర్తించాడు :

﴿ تَٱللَّهِ إِن كُنَّا لَفِي ضَلَٰلٖ مُّبِينٍ ۝٩٧ إِذۡ نُسَوِّيكُم بِرَبِّ ٱلۡعَٰلَمِينَ ﴾ [الشعراء: ٩٧ – ٩٨]

"ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరుడు. మరియు అతని వెంట ఉన్న వారు, సత్యతిరస్కారుల పట్ల కఠినులు మరియు పరస్పరం కరుణామయులు. నీవు వారిని (అల్లాహ్ ముందు) వంగుతూ (రుకూఉ చేస్తూ), సాష్టాంగాలు (సజ్దాలు) చేస్తూ ఉండటం చూస్తున్నావు. వారు అల్లాహ్ అనుగ్రహాన్ని మరియు ప్రసన్నతను అర్థిస్తూ ఉంటారు".

ప్రవక్తలలో ఎలాగైగే భిన్న స్థాయిలు ఉంటాయో అలాగే సహాబీలలో కూడా భిన్న స్థాయిలు ఉన్నాయి.

ప్రవక్తలలో అత్యంత తక్కువ స్థాయి కలిగిన ప్రవక్త, సహాబీలలో అత్యంత ఉన్నత స్థాయి సహాబీ కన్నా ఉన్నతమైనవారు. సహాబీలలో అత్యంత తక్కువ స్థాయి కల సహాబీ, తాబయీలలోని అత్యంత ఉన్నతమైన తాబయీ కన్నా ఉన్నతమైనవారు.

సహాబాలలో ఉన్నతమైన వారు :

మహనీయ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ప్రప్రధమంగా విశ్వసించినవారు అత్యున్నతమైన సహాబీలు, అలాగే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని బలహీనమైన, సున్నితమైన సమయంలో విశ్వసించినవారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి బలమైన స్థితిలో విశ్వసించిన వారి కనా ఔన్నత్యం కలవారు. మక్కా పై విజయం సాధించిన తరువాత విశ్వాసం స్వీకరించినవారికన్నా విజయానికి మునుపు ఇస్లాం స్వీకరించిన వారు ఉత్తములు. అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿ إِنَّ ٱلَّذِينَ كَفَرُواْ بَعۡدَ إِيمَٰنِهِمۡ ثُمَّ ٱزۡدَادُواْ كُفۡرٗا لَّن تُقۡبَلَ تَوۡبَتُهُمۡ وَأُوْلَٰٓئِكَ هُمُ ٱلضَّآلُّونَ ﴾

[آل عمران: ٩٠]

(మక్కా) విజయానికి ముందు (అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టిన వారితో మరియు పోరాడిన వారితో, (మక్కా విజయం తరువాత పోరాడిన వారు మరియు ఖర్చుపెట్టినవారు) సమానులు కాజాలరు! అలాంటి వారి స్థానం (విజయం తరువాత అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టిన మరియు పోరాడిన వారి కంటే గొప్పది

మక్కా విజయం తరువాత ఇస్లాం స్వీకరించినవారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సహచర్యపు విలువ మరియు శ్రేష్ఠతలో మాత్రం పూర్తిగా భాగస్వాములే, ఎందుకనగా దీని గురించి అల్లా ఇలా సెలవిచ్చాడు.

﴿وَكُلًّا وَعَدَ ٱللَّهُ ٱلْحُسْنَىٰ ۚ وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ﴾ [النحل:٨٨]

కాని వారందరికీ అల్లాహ్ ఉత్తమమైన (ప్రతిఫలం) వాగ్దానం చేశాడు. మరియు మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును

మరోచోట అల్లా ఇలా సెలవిచ్చాడు.

﴿وَٱلسَّٰبِقُونَ ٱلْأَوَّلُونَ مِنَ ٱلْمُهَٰجِرِينَ وَٱلْأَنصَارِ وَٱلَّذِينَ ٱتَّبَعُوهُم بِإِحْسَٰنٍ رَّضِىَ ٱللَّهُ عَنْهُمْ وَرَضُوا۟ عَنْهُ﴾

మరియు వలస వచ్చిన ముహాజిర్ లలో నుండి మరియు అన్సారులలో (మదీనావాసులలో) నుండి, ప్రప్రథమంగా ముందంజ వేసిన (ఇస్లాంను స్వీకరించిన) వారితోనూ మరియు సహృదయంతో వారిని అనుసరించిన వారితోనూ, అల్లాహ్ సంతోషపడ్డాడు, మరియు వారు కూడా ఆయనతో సంతోషపడ్డారు.

ప్రప్రథమంగా ఇస్లాం స్వీకరించిన వారిలో బ్రతికున్నగానే స్వర్గశుభవార్త పొందిన పదిమంది (అషర-ఏ-ముబషర) సహాబీలు ఉత్తమం. వారికన్నా నలుగురు ఖులాఫా-ఏ-రాషిదీన్'లు ఉత్తములు, ఆ తరువాత బదర్ యుద్ధంలో పాల్గొన్నవారు, ఆతరువాత ఉహద్ యుద్ధంలో పాల్గొన్నవారు, ఆ తరువాత తహ్'తెషజర సమయంలో శపధం చేసినవారు ఉత్తమం.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿لَّقَدْ رَضِىَ ٱللَّهُ عَنِ ٱلْمُؤْمِنِينَ إِذْ يُبَايِعُونَكَ تَحْتَ ٱلشَّجَرَةِ فَعَلِمَ مَا فِى قُلُوبِهِمْ فَأَنزَلَ ٱلسَّكِينَةَ عَلَيْهِمْ وَأَثَٰبَهُمْ فَتْحًا قَرِيبًا﴾

“వాస్తవానికి విశ్వాసులు వృక్షము క్రింద నీతో చేసిన శపథం చూసి అల్లాహ్ సంతోషించాడు; మరియు వారి హృదయాల స్థితి ఆయనకు తెలిసిందే, కావున ఆయన వారి మీద శాంతిని అవతరింప జేశాడు, మరియు బహుమానంగా వారికి సమీప విజయాన్ని ప్రసాదించాడు”

జాబిర్ జాబిర్ రదియల్లాహు అన్'హు వారి ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు 'తహ్'తె షజర' శపథం చేసిన వారిని "మీరు ఈ ప్రపంచంలో వారందరికెల్లా ఉత్తమమైన వారు" అని ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం వారు సెలవిచ్చారు.

"أنتم خير أهل الأرض". (بخاري ٤١٥٤)

ఆ శపథం చేసినవారు మొత్తం 1400 మంది ఉన్నారు.

దైవవాణి అయిన ఖురాన్ సందేశాన్ని జగమంతా చాటిచెప్పిన అద్భుత వ్యక్తులు ఈ సహాబీలు, దైవ ధర్మాన్ని మానవాళికి అందజేసిన మరియు రాబోయే వందల తరాలను ప్రభావితం చేసిన మహోన్నతమైన వ్యక్తులు వీరు.

సహాబీలను వ్యతిరేకించడం, దూషించడం : అంటే దైవధర్మం యొక్క పరంపరను తెంచేయడంతో పాటు దాని ఉనికి పై దాడిచేయడం మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి సున్నత్'ను శంకించడమే అవుతుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వీరే ధర్మ సంరక్షకులు.

"وأصحابي أمنة لأمتي فإذا ذهب أصحابي أتى أمتي ما يوعدون". (مسلم ٢٥٣١)

మహనీయ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా సెలవిచ్చారు : నా అనుచరులు నా ఉమ్మత్ యొక్క సంరక్షకులు, నా అనుచరులు వెళ్ళిపోయిన తరువాత నా ఉమ్మత్'కు హెచ్చరించబడిన(పరీక్షా కాలాలు)వి వస్తాయి.

సహాబీలు పొరపాట రహితులు కారు, వారితో కూడా పొరపాట్లు జరగవచ్చు, వీరి పొరపాట్లను సాకుగా తీసుకొని నిందించడం అనుమతించబడదు, వారి మధ్య జరిగిన విబేధాలను ఎత్తిచూపాల్సిన అవసరం లేదు ఒక వేళ వారి విబేధాలలో ఏదైనా ధార్మిక జ్ఞానానికి సంబంధిచిన విషయాలుంటే చర్చించవచ్చు. వారి గౌరవ మర్యాదలను దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలి. సహాబీలలో విబేధాలున్నా కూడా ఐక్యతతో ఉన్న ఇతరులకన్నా కూడా ఉత్తమమైనవారు వారు. సహీబీలు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో కనబరచిన గొప్ప సాహచర్యం కారణంగా అల్లా వారిని కీర్తించి ఉన్నాడు తప్ప వారు ఒకరికొకరు కలిగిఉన్న సాహచర్యం పై కాదు.

వారిలో కలిగిన విబేధానికి కారణం సరైన విషయం గ్రహించడంలో పొరపాటు జరిగిఉండవచ్చు . ధార్మిక విషయాలలో సరైన నిర్ణయాన్ని గ్రహించే క్రమంలో జరిగే తప్పుకు కూడా అల్లా పుణ్యం ప్రసాదిస్తాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారితో వారు ఏనాడూ విబేధించలేదు, చివరివరకూ కనీవినీ ఎరుగని విధేయతను, సహచర్యాన్ని నిరూపించుకున్నారు వారు.

సహాబీలలో జరిగిన విబేధాల ద్వారాన్ని ఒక్క సహాబీ కోసం తెరిస్తే అది ఇతర సహాబీల గురించి కూడా ద్వారాలను తెరుస్తుంది. అందువల్లనే వారి తరవాత వచ్చిన తరాలైన తాబయీలు మరియు తబే-తాబయీలు ఎవ్వరూ వీటి గురించి చర్చించలేదు మరియు ఎటువంటి వాఖ్యానాలు చేయలేదు.

ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ వారిని ఉస్మాన్, అలీ రదియల్లాహు అన్'హు వారి గురించి మరియు జమల్, సిఫ్ఫీన్ యుద్ధాల గురించి అడిగినప్పుడు వారు ఇలా సమాధానం చెప్పారు. "ఆ రక్తం నుండి అల్లా నా చేతులను దూరంగా ఉంచాడు, ఇప్పుడు నేను నా నోటిని అందులో వేయాలనుకోవడం లేదు".

సహాబీల ఔన్నత్యం తెలుసుకోవడానికి చర్చించడం తప్పిస్తే ప్రళయదినం వరకూ ఈ విబేధాల గురించి చర్చించాల్సిన అవసరం లేదు.

# పదిహేనవ విభాగం

కాబాను ఖిబ్లాగా చేసుకొని ఉన్న వారెవరినీ వారి పాపాల కారణంగా కాఫిర్ (అవిశ్వాసి) అని ప్రకటించకూడదు, అవిశ్వాసానికి పాల్పడితేనే అవిశ్వాసి అని చెప్పాలి.

**అల్లాను దూషించడం అవిశ్వాసం (కుఫ్ర్) :**

అల్లాను దూషించడం బహుదైవారాధన కన్నా కూడా తీవ్రమైనది, ఎందుకంటే ఒక విగ్రహారాధకుడు దైవమైన అల్లాను ఒక రాయి స్థాయికి దించడు కానీ ఒక రాయిని దైవమైన అల్లా స్థాయికి తీసుకెళతాడు.

﴿ تَٱللَّهِ إِن كُنَّا لَفِى ضَلَٰلٍ مُّبِينٍ ﴿٩٧﴾ إِذْ نُسَوِّيكُم بِرَبِّ ٱلْعَٰلَمِينَ ﴾ [الشعراء: ٩٧ – ٩٨]

"అల్లాహ్ సాక్షిగా! మేము స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడి ఉన్నాము, ఎప్పుడైతే మేము మిమ్మల్ని సర్వలోకాల ప్రభువుతో సమానులుగా చేశామో!"

దైవాన్ని దూషించేవాడు ఆయనను రాయికన్నా అధమ స్థాయికి దించుతున్నాడు.

అల్లాను దూషించడం అంటే అది తీవ్రమైన దైవ తిరస్కరణ (కుఫ్ర్) కోవకు చెందుతుంది.

**విశ్వాసంలా అవిశ్వాసం (కుఫ్ర్) కూడా పెరుగుతూ తరుగుతూ ఉంటుంది:** అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿إِنَّمَا ٱلنَّسِىٓءُ زِيَادَةٌ فِى ٱلْكُفْرِ﴾

"నిశ్చయంగా, నెలలను వెనుక ముందు చేయటం (నసీఉ) సత్యతిరస్కారంలో అదనపు చేష్టయే!"

మరో చోట ఇలా సెలవిచ్చాడు :

﴿ إِنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ بَعْدَ إِيمَٰنِهِمْ ثُمَّ ٱزْدَادُوا۟ كُفْرًا لَّن تُقْبَلَ تَوْبَتُهُمْ وَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلضَّآلُّونَ ﴾

[آل عمران: ٩٠]

(అయితే) నిశ్చయంగా, విశ్వసించిన తరువాత ఎవరు సత్యతిరస్కార వైఖరిని అవలంబిస్తారో మరియు తమ సత్యతిరస్కార వైఖరిని పెంచుకుంటారో, వారి పశ్చాత్తాపం ఏ మాత్రం అంగీకరించబడదు మరియు అలాంటి వారే మార్గభ్రష్టులైన వారు.

అయితే అవిశ్వాసం (కుఫ్ర్) యొక్క పెరుగు, తరుగుదలలు అతడిని నరకశిక్ష నుండి మాత్రం కాపాడజాలవు. అయితే శిక్షలో మాత్రం పెరుగుతరుగుదలలు ఉంటాయి

﴿ٱلَّذِينَ كَفَرُواْ وَصَدُّواْ عَن سَبِيلِ ٱللَّهِ زِدْنَٰهُمْ عَذَابًا فَوْقَ ٱلْعَذَابِ بِمَا كَانُواْ يُفْسِدُونَ﴾

[النحل:٨٨]

ఎవరైతే సత్యాన్ని తిరస్కరించి (ప్రజలను) అల్లాహ్ మార్గం నుండి నిరోధించారో వారికి, మేము వారు చేస్తూ ఉండిన దౌర్జన్యాలకు శిక్ష మీద శిక్ష విధిస్తాము.

ఒక వ్యక్తికి అతను స్వర్గస్తుడు లేదా నరకస్తుడు అని చెప్పే అధికారం మనకు లేదు, కేవలం అల్లా మరియు ఆయన ప్రవక్త రదియల్లాహు అన్'హు ఎవరిగురించైతే చెప్పారో వారే దానికి అర్హులు. మేము చెప్పగలిగింది ఏమిటంటే విశ్వాసం పై చనిపోయినవాడు స్వర్గానికి వెళతాడు మరియు అవిశ్వాసం పై చనిపోయినవాడు నరకానికి వెళతాడు అని.

# పదహారవ విభాగం

**నిజమైన స్వతంత్రత అంటే ఏమిటి?:** అన్ని రకాల బానిసత్వాలనుండి విముక్తి పొంది కేవలం సర్వసృష్టికర్త అయిన అల్లా యొక్క దాసునిగా ఉండడమే నిజమైన స్వతంత్రత.

అల్లా యొక్క ఆజ్ఞా పరిధి నుండి బయటకు వచ్చేయడం అంటే తన మనస్సుకు, మనో వాంచలకు దాసునిగా, బానిసగా మారిపోవడమే అవుతుంది.

అల్లా తన దివ్య గ్రంధంలో ఇలా సెలవిస్తున్నాడు:

﴿أَفَرَءَيْتَ مَنِ ٱتَّخَذَ إِلَٰهَهُۥ هَوَىٰهُ وَأَضَلَّهُ ٱللَّهُ عَلَىٰ عِلْمٍ وَخَتَمَ عَلَىٰ سَمْعِهِۦ وَقَلْبِهِۦ وَجَعَلَ عَلَىٰ بَصَرِهِۦ غِشَٰوَةً فَمَن يَهْدِيهِ مِنۢ بَعْدِ ٱللَّهِ ۚ أَفَلَا تَذَكَّرُونَ﴾ [الجاثية: ٢٣]

"తన మనోవాంఛలను తన దైవంగా చేసుకున్న వానిని నీవు చూశావా? మరియు అతడు జ్ఞానవంతుడు అయినప్పటికీ, అల్లాహ్! అతనిని మార్గభ్రష్టత్వంలో వదిలాడు మరియు అతని చెవుల మీద మరియు అతని హృదయం మీద ముద్ర వేశాడు మరియు అతని కళ్ళ మీద తెరవేశాడు; ఇక అల్లాహ్ తప్ప అతనికి మార్గదర్శకత్వం చేసే వాడెవడున్నాడు? ఇది మీరు గ్రహించలేరా?"

ఒక వ్యక్తి ఎప్పుడంటే అప్పుడు, ఎక్కడంటే అక్కడ తన ఇష్టమొచ్చినట్లు చేస్తున్నాడు, తనకు తోచినట్లుగా మాట్లాడుతున్నాడంటే అతడు తన మనోవాంచనలకు, షైతానుకు తన బానిసత్వాన్ని నిరూపించుకుంటున్నాడు అని అర్ధం. మనిషి పుట్టుకతోనే దాసుడిగా పుట్టింపబడ్డాడు, అతను అల్లాకు దాసునిగా మారకపోతే ఇతర వాటికి బానిసగా మారడం తధ్యం.

ఈ భూమిపై ఒకవేళ ఒకేఒక వ్యక్తి ఉండిఉంటే అల్లా అతనిపై హత్యానేరంపై మరియు (వివాహం తరువాత) వ్యభిచారానికి పాల్పడితే విధించే మరణశిక్ష విధి చేసిఉండేవాడు కాదు, అలాగే (చూడకూడని వాటి నుండి తమ) చూపులను క్రిందికి దించుకోవాలని, వడ్డీ తినకూడదని, వ్యభిచారం చేయవద్దని చెప్పేవాడు కాదు, వారసత్వానికి సంబంధించిన నియమాలను కూడా అతనికోసం పెట్టేవాడు కాదు, నిజానికి వీటిని అతనితోపాటు బ్రతుకుతున్న అతనిలాంటివారి కోసం విధి చేశాడు, తోటి మనుషులు పెరిగిన కొద్దీ దానికనుగుణంగా నియమనిబంధనలు, క్రమశిక్షణా పద్ధతులు కూడా పెరుగుతూ పోతాయి.

ఉదాహరణకు: ఆకాశంలో కేవలం చంద్రుదొక్కటే ఉండి ఇతరవేమీ ఉండకపోతే అది ప్రస్తుతం ఉన్న కక్ష్యలో ఉండేది కాదు, అంతరిక్షంలో ఇతర నక్షత్రాలు, గ్రహాలు పెరిగే కొద్దీ దానికి తగ్గట్టు రోదసి నియమాలు మరియు క్రమశిక్షణ కూడా మారుతుంది.

అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿يُغۡشِي ٱلَّيۡلَ ٱلنَّهَارَ يَطۡلُبُهُۥ حَثِيثٗا وَٱلشَّمۡسَ وَٱلۡقَمَرَ وَٱلنُّجُومَ مُسَخَّرَٰتِۭ بِأَمۡرِهِۦٓۗ أَلَا لَهُ ٱلۡخَلۡقُ وَٱلۡأَمۡرُۗ تَبَارَكَ ٱللَّهُ رَبُّ ٱلۡعَٰلَمِينَ﴾ [الأعراف: ٥٤]

"ఆయన రాత్రిని పగటి వెంట ఎడతెగకుండా అనుసరింపజేసి, దానిపై (పగటిపై) కప్పుతూ ఉంటాడు. మరియు సూర్యచంద్ర, నక్షత్రాలు ఆయన ఆజ్ఞకు కట్టుబడి ఉన్నాయి. నిశ్చయంగా, సర్వసృష్టి ఆయనదే! మరియు ఆజ్ఞ నడిచేది ఆయనదే. అల్లాహ్ ఎంతో శుభదాయకుడు, సర్వ లోకాలకు పోషకుడు !"

మరోచోట ఇలా సెలవిచ్చారు:

﴿لَا ٱلشَّمۡسُ يَنۢبَغِي لَهَآ أَن تُدۡرِكَ ٱلۡقَمَرَ وَلَا ٱلَّيۡلُ سَابِقُ ٱلنَّهَارِۚ وَكُلّٞ فِي فَلَكٖ يَسۡبَحُونَ﴾ [يس: ٤٠]

"చంద్రుణ్ణి అందుకోవటం సూర్యుడి తరం కాదు. మరియు రాత్రి పగటిని అధిగమించ జాలదు. మరియు అవన్నీ తమ తమ కక్ష్యలలో సంచరిస్తూ ఉంటాయి".

ఇస్లాం యొక్క నియమాలు ధార్మిక మరియు ప్రాపంచిక నియంత్రణ మరియు క్రమశిక్షణ కోసం అవతరించాయి. అల్లా యొక్క ఆజ్ఞాలకు లోబడి ఉండకుండా బయటకు వచ్చిన వ్యక్తికి అతని శిక్షకు గురికాక తప్పదు.

సత్యధర్మమైన ఇస్లాంలో ప్రవేశించడం అనివార్యం, దాని నుండి బయటకు రావడం అధర్మం. అల్లా తన దివ్య వచనంలో ఇలా సెలవిచ్చాడు:

﴿وَمَن يَرۡتَدِدۡ مِنكُمۡ عَن دِينِهِۦ فَيَمُتۡ وَهُوَ كَافِرٞ فَأُوْلَٰٓئِكَ حَبِطَتۡ أَعۡمَٰلُهُمۡ فِي ٱلدُّنۡيَا وَٱلۡأٓخِرَةِۖ وَأُوْلَٰٓئِكَ أَصۡحَٰبُ ٱلنَّارِۖ هُمۡ فِيهَا خَٰلِدُونَ﴾ [البقرة: ٢١٧]

"మరియు మీలో ఎవరైనా మతభ్రష్టులై సత్యతిరస్కారులుగా మరణిస్తే, అలాంటి వారి సత్కార్యాలన్నీ ఇహపర రెండు లోకాలలోనూ వృథా అవుతాయి. మరియు అలాంటి వారు నరకాగ్ని వాసులవుతారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు."

దాస్యం కేవలం అల్లాకు మాత్రమే చెందినది:

ఉనికి, పుట్టుక యొక్క అసలు లక్ష్యం సర్వసృష్టికర్త అయిన అల్లా యొక్క దాస్యం మాత్రమే. దాని నుండి బయటకు వచ్చేయడం అంటే దాస్యం కోసమే ఉనికి ఉన్నదనే యదార్థాన్ని విశ్వసించక పోవడమే అవుతుంది.

కొందరు ప్రాపంచిన నిబంధనలైన దేశ చట్టాలు మరియు నిబంధనలనుండి బయటకు రావాడాన్ని మాత్రమే తప్పుగా భావిస్తారు కానీ సృష్టికర్త అయిన అల్లా నియమ నిబంధనలు మరియు ఆయన దాస్యం నుండి బయటకు రావడం సమంజసంగా భావిస్తారు.

ఇలా చేయడం అంటే లోలోపల అసలు లక్ష్యం బలహీనపడిందని లేదా నశించినది అని అర్ధం, ఇది విశ్వాసానికి పూర్తి విరుద్ధం.

అల్లా ఇలా సెలవిస్తున్నాడు:

﴿وَمَا خَلَقْتُ ٱلْجِنَّ وَٱلْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ﴾ [الذاريات: ٥٦]

మరియు నేను జిన్నాతులను మరియు మానవులను సృష్టించింది కేవలం వారు నన్ను ఆరాధించటానికే!

IslamHouse.com

IslamHouseTe Telugu.IslamHouse/ islamhouse.com/te/

islamhousete/ IslamHouseTe/

For more details visit
www.GuideToIslam.com

GUIDE TO ISLAM

contact us :Books@guidetoislam.com


GuidetoIslam.org Guidetoislam1 Guidetoislam www.Guidetoislam.com

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة
هاتف: ٩٦٦١١٤٤٥٤٩٠٠+ فاكس: ٩٦٦١١٤٩٧٠١٢٦+ ص ب: ٢٩٤٦٥ الرياض: ١١٤٥٧
ISLAMIC PROPAGATION OFFICE IN RABWAH
P.O.BOX 29465 RIYADH 11457 TEL: +966 11 4454900 FAX: +966 11 4970126

# అఖీదా యొక్క విభాగాలు

**అకీదాహ్ యొక్క విభాగాలు**

ఈ పుస్తకలో విశ్వాసం (అకీదా) గురించి మౌలికమైన అంశాలే కాకుండా విశ్వాసానికి సంబంధించిన సున్నిత అంశాల గురించి కూడా చర్చించబడింది. అలాగే దాసులపై అల్లాహ్ యొక్క హక్కులు ఏమిటి అనే తదితర విషయాలు ఈ పుస్తకంలో వివరించడం జరిగింది.





IslamHouse.com
مركز أصول
Osoul Center
www.osoulcenter.com